ఈనాడు
అనంతపురం
సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు



రాష్ట్ర మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదివారం హెచ్చెల్సీ కాలువను పరిశీలించారు. కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషాతో కలిసి మంత్రి కర్ణాటక రాష్ట్రం బళ్లారి ఎల్లెల్సీ అతిథి భవనానికి చేరుకున్నారు. అక్కడే తుంగభద్ర బోర్డు అధికారులతో చర్చించారు. అనంతరం తోరణగల్లుకు చేరుకుని 51 నుంచి 58వ కిలోమీటరు వరకు జరుగుతున్న కాలువ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. సుమారు 40 కిలోమీటర్ల మేర కాలువ వెంట పర్యటించారు.

- వివరాలు 16లో

అందమైన కల.. సాకారమయ్యేలా! ... 3లో ...

పేదింట విరిసిన క్రీడా కుసుమాలు ... 8,9లో ...

పనులు నాసి..

నిధులు కాజేసి!

- చెక్‌డ్యామ్ నిర్మాణాల్లో అక్రమాలు
- వాటర్‌షెడ్లలో రాజకీయ పెత్తనం

పరిశీలన



బుక్కరాయసముద్రం మెగా వాటర్‌షెడ్ పనుల్లో నాణ్యత గాలికి వదిలేశారు. గుత్తేదారులు అక్రమార్జనే లక్ష్యంగా చెక్‌డ్యామ్‌లను నాసిరకంగా నిర్మించారు. జంతులూరు, కొర్రపాడు, రోటరీపురం, సిద్దరాంపురం, రెడ్డిపల్లి ప్రాంతాల్లో 17 చెక్‌డ్యామ్‌లను నిర్మించి, ఒక్కో దానికి రూ.3 లక్షలు వెచ్చించారు. ఎందులోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. ప్రస్తుతం నెర్రెలు బారాయి. నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో సిద్దరాంపురంలో మూడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని ఆపేశారు.



రొళ్ల మండలం రత్నగిరి వాటర్‌షెడ్ పరిధిలో రూ.9.60 కోట్లతో 1,720 పనులు చేపట్టారు. పాత చెక్‌డ్యామ్‌లకు సిమెంటుతో పైపై పూత పూసి రూ.లక్షలు మింగేశారు. కొత్త నిర్మాణాల్లోనూ అంతే. ఇక్కడ వాటర్‌షెడ్‌ను 'ఫోర్డ్' అనే సంస్థకు అప్పగించారు. సుమారు రూ.79 లక్షలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం తేల్చింది. మడకశిర నగర పంచాయతీ, ఛత్రం, మెళవాయి, గుండుమల గ్రామాల్లో రూ.1.25 కోట్లతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షానికే కోతలు ఏర్పడ్డాయి.

న్యూస్‌టుడే, బృందం: పరిగెత్తే నీటిని నిలబడేలా చేసి.. భూగర్భంలోకి ఇంకింపచేయాలన్న లక్ష్యంతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారు. కరవు జిల్లా అనంతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తోంది. అయితే మండల, గ్రామస్థాయి రాజకీయ నాయకులు వీటిని ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. క్షేత్రస్థాయి అధికారులపై ఒత్తిడి పెంచి.. నిధులు జేబులు నింపుకొంటున్నారు. అవసరం లేకపోయినా.. అనవసరంగా ఎక్కడపడితే అక్కడ నిర్మించేశారు. అందులోనూ నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేశారు. ఇదేమని అడిగే నాథుడే కరవయ్యారు. వాటర్‌షెడ్ల పరిధిలో గ్రామ కమిటీలదే పెత్తనం. ప్రతి తీర్మానం కమిటీల సూచన మేరకు అమలు చేయాల్సిందే. అందుకే రాజకీయ నాయకులు తమ అనుచరులను కమిటీలో చేర్పించి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, పాత వాటికి మరమ్మతు పనులకు నిధులు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని నామమాత్రంగా పనులు చేసి, ఎంచక్కా నిధులు భోంచేశారు. ఇలా రూ.లక్షలు

మిగతా 7లో

వాటర్‌షెడ్ల పథకం ప్రారంభం: 2010

- మొత్తం వాటర్‌షెడ్లు: 43 (జీవో: 23, ఎన్జీఓ: 20)
- మైక్రో వాటర్‌షెడ్లు: 414
- మండలాలు: 57
- పంచాయతీలు: 373
- భూ విస్తీర్ణం: 4.37 లక్షల హెక్టార్లు
- మొత్తం అంచనా వ్యయం: రూ.571.58 కోట్లు
- ఇప్పటిదాకా ఖర్చు: రూ.266.04 కోట్లు



విఘ్నాధిపతికి వీడ్కోలు...



జై గణేశా.. జైజై గణేశా అంటూ భక్తుల నామస్మరణ.. యువత కోలాహలం నడుమ ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మూడురోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో చిన్నాపెద్దా కలిసి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.

- వివరాలు 11లో

అక్రమం.. ప్రణాళిక ప్రకారం!

- విచ్చలవిడిగా అనుమతి లేని భవన నిర్మాణాలు
- ప్రణాళిక విభాగం అవినీతి మయం
- ప్రజాప్రతినిధులు చెప్పినా పట్టదు



ఇక్కడ నిర్మాణం చేస్తున్న కల్యాణ మండపం శ్రీ లక్ష్మీచెన్నకేశవపురం కాలనీలోనిది. పట్టణ ప్రణాళిక నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఇటీవల కమిషనర్ తనిఖీల్లో వెలుగు చూసింది. బహిరంగంగా నిర్మాణం సాగిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలకశాఖ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేసుకున్న వారికి 2015లో బీపీఎస్ పథకం అమలు చేశారు. అక్రమ భవనాలను క్రమబద్ధీకరించే అవకాశం ఇచ్చారు. ధర్మవరం పురపాలకశాఖలో దాదాపు 70 మంది భవనాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకున్నారు. అంటే అక్రమ నిర్మాణాలు ఏ స్థాయిలో జరిగాయో దీనిని బట్టి అర్థమవుతోంది. తొలిసారి అవకాశం కల్పించినప్పుడు 45 మంది క్రమబద్ధీకరించుకోగా పురపాలకశాఖకు రూ.44,74,238 ఆదాయం సమకూరింది. ఇంకా పెండింగ్‌లో 24 ఉన్నాయి. ఒకటి సాంకేతికంగా నిర్మాణం చేయడంతో ఆ దరఖాస్తును తొలగించారు.

సర్వేయర్ల పాత్ర కీలకం

లే అవుట్ వేయాలన్నా.. చిన్న భవనం నుంచి బహుళ అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టాలన్నా.. పురపాలకశాఖ లైసెన్స్ పొందిన సర్వేయర్లను కలిస్తే పని అయిపోతుందని, వీరి పాత్ర కీలకంగా ఉంటుందని స్థానికులు చెబుతారు. పట్టణ ప్రణాళిక అధికారులతో వీరు చర్చలు చేపట్టి పని పూర్తి చేస్తారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇంటి ప్రణాళిక సిద్ధం చేయడానికి రూ.500 లబ్ధిదారుల

మిగతా 7లో

ధర్మవరం ఎల్ఐసీ కాలనీలో ఈ భవనం నిర్మితమవుతోంది. దీనికి నేల, మొదటి అంతస్తుకు అనుమతి తీసుకుని, అదనంగా మరో మూడు అంతస్తులు నిర్మిస్తున్నారు. తాజాగా కమిషనర్ పరిశీలించారు. పట్టణ ప్రణాళిక ద్వారా నేల, పై అంతస్తుకు అనుమతి పొందినట్లు ధ్రువీకరించారు. మిగిలిన వాటిని తొలగించాలని ఆదేశించారు.



70	క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులు
45	దరఖాస్తుదారుల సంఖ్య
25	పెండింగ్‌లో ఉన్నవి
రూ. 44.74 లక్షలు	వసూలు చేసిన మొత్తం
468	ఆన్‌లైన్ అప్రూవల్స్ కోసం దరఖాస్తులు
342	అనుమతి పొందిన దరఖాస్తులు
126	సాంకేతికంగా పరిశీలనలో ఉన్నవి
0	ఇంకుడు గుంతలు



స్వాధీనం చేసుకున్న ఫోన్లతో ఎస్సై, సిబ్బంది

మొబైల్ ఫోన్లు స్వాధీనం

రెక్కమాను(గాండ్లపెంట),న్యూస్‌టుడే: చౌకధరకు మొబైల్‌ఫోన్లు అమ్ముతున్న మల్లికార్జున నుంచి 19 ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హరినాథ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై వివరాలు తెలిపారు. చామాలగొందికి చెందిన మల్లికార్జున రెక్కమానులో ఆదివారం విలువైన చరవాణీలను చౌకధరకే అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చామాలగొందికి చెందిన మల్లికార్జున రెండేళ్లుగా బెంగళూరులో పని చేసుకుంటూ ఉండేవాడు. అక్కడే పనిచేస్తున్న రాజమండ్రికి చెందిన గణేష్‌తో స్నేహం ఏర్పడింది. మల్లికార్జున నుంచి గణేష్ రూ.20 వేలు అప్పు తీసుకున్నాడు. గణేష్ అప్పు తీర్చకపోవడంతో మల్లికార్జున ఒత్తిడి తెచ్చాడు. తన వద్ద డబ్బులు లేవని 26 ఫోన్లు ఇచ్చాడు. వాటిని ఆదివారం రెక్కమానులో చౌకధరకు అమ్ముతున్న సమాచారం తెలుసుకొని సిబ్బందితో వెళ్లి 19 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మార్కెట్‌లో రూ.1,81,322 ఉంటుందని తెలిపారు. మల్లికార్జునపై కేసు నమోదు చేసి, గణేష్‌తో పాటు ఎవరెవరికి దీంతో సంబంధం ఉందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చొరవ చూపిన సిబ్బంది వెంకటేష్‌కు నగదు అవార్డును సీఐ శ్రీధర్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నౌషాద్‌అలి, జమేదార్ మనోహర్‌రెడ్డి, రమేష్, రంజిత్, బాషా, చెన్నకేశవులు, కయ్యప్ప పాల్గొన్నారు.

రైలు కిందపడి ఆత్మహత్య



మృతిచెందిన ప్రసాద్

గుంతకల్లు రైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణం దోనిముక్కల ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న ప్రసాద్ (30) ఆదివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రాడ్ బెండింగ్ పనిచేసే ఇతడికి నాలుగు సంవత్సరాల కిందట వివాహమైంది. కుటుంబంలోని సమస్యల కారణంగా కసాపురం రైలు వంతెన సమీపంలో రైలు కిందపడి చనిపోయినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సంతానం కలగలేదని అతడు మానసికంగా కుంగిపోయినట్టు చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్షకు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

యువతి దుర్మరణం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని మలుగూరు-హిందూపురం మధ్య ఆదివారం రైలుకింద పడి సరస్వతి(19) అనే యువతి మృతి చెందింది. రైల్వే ఎస్ఐ ప్రభాకర్ వివరాల మేరకు... లేపాక్షి మండలం శిరివరం గ్రామానికి చెందిన సరస్వతి హిందూపురం సమీపంలోని స్పిన్నింగ్ మిల్లులో పనిచేసేది. తరచూ కడుపునొప్పితో బాధపడేదని కుటుంబీకులు ఫిర్యాదులు పేర్కొన్నారన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆస్పత్రికి పంపి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ - కేజీ

కోడిమాంసం -	రూ. 160
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.170
బోన్‌లెస్ -	రూ.300
హోల్‌సేల్ లైవ్ -	రూ 80
నాటుకోడి (లైవ్) -	రూ.330
నాటుకోడి మాంసం -	రూ.350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బాంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12)	- రూ.52
హోల్‌సేల్(100)	- రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	330.00	305.00
గరిష్ఠ ధర:	535.00	400.00
సగటు ధర:	483.00	343.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... అర్జున్‌రెడ్డి
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. వివిపి2
- గౌతమి... లై
- త్రివేణి... వివేకం
- తరంగిణి... ఆనందో బ్రహ్మ
- తేజస్విని... ఏ జంటిల్‌మ్యాన్
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. అర్జున్‌రెడ్డి
- స్వప్న... గజ్జల గుర్రం
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... అమీ తుమీ

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి



మహ్మద్ అలి

లక్ష్మంపల్లి. (శెట్టూరు), న్యూస్‌టుడే: శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లిలో ఆదివారం వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహ్మద్ అలి (16) విద్యుదాఘాతంతో మృతిచెందాడు. వినాయకవిగ్రహం కొలువుదీర్చిన మండపం నుంచి నిమజ్జనానికి విగ్రహాన్ని తీసే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలకు తగలడంతో ప్రమాదానికి గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. అలి మృతితో కుటుంబంలోను, గ్రామంలోనూ విషాదం అలుముకుంది. గ్రామంలో విద్యుత్తు సమస్యలు కూడా ఉన్నాయని, ఏడాది క్రితం స్టేవైర్‌లో విద్యుత్తు ప్రసారం జరిగి ఒక బాలిక మృతిచెందినట్లు వాపోయారు. పలుసార్లు సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్తు ప్రమాదాలను నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వజ్రకరూరులో..

వజ్రకరూరు, న్యూస్‌టుడే: ఎద్దు పొడవడంతో వ్యక్తి గాయపడ్డాడు. ఈ సంఘటన వజ్రకరూరు మండలం పిసి ప్యాపిలి తండాలో ఆదివారం జరిగింది. వినాయక ప్రతిమల నిమజ్జనంలో భాగంగా డప్పుల శబ్దానికి బెదిరిన ఎద్దు సామేనాయక్‌ను పొడిచింది. మెడ బాగంలో కొమ్ము దిగి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు ఉరవకొండ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకువెళ్లాలని వైద్యులు తెలపడంతో జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి



నరేష్ మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

తాడిమర్రి (ధర్మవరం, న్యూస్‌టుడే): వినాయక చవితి పండగ ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. చదువుకొని ప్రయోజకుడవుతాడనుకున్న కుమారుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. తాడిమర్రి మండలం మద్దులచెరువు గ్రామానికి చెందిన నరేష్ (21) అనే డిగ్రీ విద్యార్థి ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. గ్రామంలో పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపానికి అమర్చిన విద్యుత్తు తీగను చేతితో తొలగిస్తుండగా కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. వర్షం పడటంతో స్తంభం నుంచి మండపానికి అమర్చిన తీగకు విద్యుత్తు సరఫరా అవడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇతను మృతి చెందిన విషయం తెలియడంతో తల్లి చెన్నమ్మ, తండ్రి నారాయణ, సోదరీమణులు చంద్రకళ, చిట్టి విలపించడం పలువురిని కంటతడి పెట్టించింది. అనంతపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదివేవారు. పండుగ సెలవులకు వచ్చి మృత్యువాతపడడం గ్రామస్థులను కలచివేసింది. తాడిమర్రి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

ఠాణాలో ఎస్ఐ ఎదుటే దాడి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నాలుగో నగర ఠాణాలో భార్యభర్తలు దాడికి దిగారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పోలీసు శిక్షణ కళాశాలలో పని చేస్తున్న సీఐ జయమ్మ గత కొన్నేళ్ల క్రితం భర్త జనార్దన్‌రెడ్డితో విడాకులు తీసుకున్నారు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. అయితే గతేడాది ఏడేళ్ల కుమారుడితో తండ్రి ఫొటో దిగాడు. అయితే బాలుడిని ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశాడని అప్పట్లో జయమ్మ ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై విచారణకు భార్యభర్తలను పోలీసులు ఆదివారం ఠాణాకు పిలిపించారు. ఈక్రమంలో ఎస్ఐ ఎదుటే భార్యభర్తలు ఇద్దరూ గొడవ పడ్డారు. వాగ్వాదం తారాస్థాయికి చేరడంతో పరస్పరం దాడికి దిగారు. అనంతరం వారిద్దరూ వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.

గొర్రెలకాపరి హత్య



మృతి చెందిన నరసింహప్ప

పావగడ, న్యూస్‌టుడే: దారి కోసం జరిగిన గొడవలో గొర్రెలకాపరి హతమయ్యాడు. పోలీసుల వివరాలు మేరకు... పరిగి మండలం నరసాపురం పంచాయతీ ఎన్.ముద్దిరెడ్డిపల్లికి చెందిన నరసింహప్ప(65) గొర్రెలమందతో రెండునెలల కిందట కర్ణాటకలోని బుగుడూరుకు వెళ్లారు. ఆదివారం మందతో స్వగ్రామనికి బయల్దేరాడు. చన్నమరెడ్డిపల్లి వద్ద చెరుకూరుకు చెందిన రామాంజనేయులు, ఆయన కుమారుడు అనిల్ ద్విచక్ర వాహనంలో వస్తూ రోడ్డుకు అడ్డుగా ఉన్న గొర్రెలను పక్కకు తోలాలని నరసింహప్పతో గొడవపడ్డారు. మాటమాట పెరిగి తండ్రికొడుకు కలిసి కాపరిపై దాడిచేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడని సీఐ మహేశ్, ఎస్సై కాంతరాజు తెలిపారు. గ్రామస్థుల వివరాలతో ఘటనా స్థలాన్ని పరిశీలించి నిందితులిద్దరిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నరసింహప్పకు భార్య ఈశ్వరమ్మ, కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు

చిన్నారికి తీవ్రగాయాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్టీఏ కార్యాలయం సమీపంలో చిన్నారి సోబ్జాన్‌ను ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడింది. బాలికను చికిత్స కోసం తొలుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలికి ఆపన్న హస్తం

రక్తదానానికి ముందుకొచ్చిన 'సంజీవని'

ఈనాడు కథనానికి స్పందన

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ఓ యువకుడి చేతిలో మోసపోయిన వృద్ధురాలికి తగినంత రక్తాన్ని ఇప్పించేందుకు 'సంజీవని' సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆదివారం ఆ సంస్థ అధ్యక్షుడు రమణారెడ్డి ఆస్పత్రికి వెళ్లి బాధిత మహిళతో మాట్లాడారు. రక్తం ఎంత కావాలన్నా దాతలను తీసుకొచ్చి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. 'రక్తం తెస్తానని మోసం' అన్న శీర్షికన కథనం 'ఈనాడు'లో ప్రచురించిన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన సంజీవని సంస్థ ప్రతినిధులు ఆస్పత్రికి వచ్చారు. తాడిపత్రి మండలం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన చెన్నమ్మ అనే వృద్ధురాలు గర్భసంచి తొలగింపు కోసం ఆస్పత్రిలో చేరారు. ఓ యువకుడు రూ.1500 ఇప్పించుకుని వెళ్లిపోయాడు. వారం రోజులుగా కనిపించలేదు. దీంతో మోసపోయానంటూ ఆ వృద్ధురాలు ఆస్పత్రి అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆ సంస్థ ప్రతినిధులు స్పందించారు. వైద్య సిబ్బందితో చర్చించిన తర్వాత వృద్ధురాలికి మూడు యూనిట్ల రక్తం అవసరమని నిర్ణయించారు. రక్తాన్ని ఇప్పిస్తామని సంజీవని సంస్థ రమణారెడ్డి తెలిపారు.

లగేజీ వాహనం బోల్తా

ధ్వంసమైన దుర్గమ్మ విగ్రహం



రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న దుర్గమ్మ విగ్రహం

రామరాజుపల్లి (పామిడి), న్యూస్‌టుడే: లగేజీ వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన 44వ జాతీయ రహదారిపై రామరాజుపల్లి సమీపాన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు ఇచ్చిన వివరాలు.. బెంగళూరు ఎంజీ రోడ్డు నుంచి తెలంగాణ రాష్ట్రం యాదగిరి గుట్టకు చెందిన భక్తులు దాదాపు రూ.5 లక్షల వ్యయంతో గ్రామ దేవతైన దుర్గమ్మ విగ్రహాన్ని తయారు చేయించుకొని వెళ్తుండగా.. బొలేరో లాగేజీ వాహనం రహదారి విభాగినిని ఢీకొని బోల్తా పడింది. దీంతో దుర్గమ్మ దేవత విగ్రహం దెబ్బతింది. డ్రైవర్ అంజనప్పతో పాటు వాహనంలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పెద్దవడుగూరు ఎస్సై రమణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంపామిడి మండల పరిధిలోకి వస్తున్నందున విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేశారు.

జడ్పీ ఛైర్మన్ మార్పు జరిగేనా?

29న తెదేపా సమావేశం

అనంతపురం(రాణినగర్), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం వేదిక మారింది. ఎప్పుడూ పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశం ఈదఫా ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఇంటికి మారడంతో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈనెల 29న రాంనగర్‌లోని జిల్లా అధ్యక్షుడు బి.కె.పార్థసారథి నివాసంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రధానంగా జడ్పీ ఛైర్మన్ మార్పు పైనే చర్చించనున్నట్లు సమాచారం. జడ్పీ ఛైర్మన్‌గా చమన్ కొనసాగుతున్నారు. గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు ఈ ఏడాది జనవరితోనే రెండున్నరేళ్లు ముగిసింది. ముఖ్యమంత్రి సూచన మేరకు ఏప్రిల్ 5 వరకు కొనసాగించారు. ఇప్పటికే పలు దఫాలుగా మార్పు అనివార్యం అనుకున్నా వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. గుమ్మగట్ట జడ్పీటీసీ పూలనాగరాజును జడ్పీ పీఠం ఊరిస్తూనే ఉంది. మంగళవారం తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మరో ఇన్‌ఛార్జి మంత్రి జవహర్, జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు హాజరు కానున్నారు.



వాలీబాల్ బాలికల విజేత డీఎస్ఏ జట్టు

ముగిసిన క్రీడా పోటీలు

అనంతపురం క్రీడలు: జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ అంశాల్లో క్రీడాపోటీలు జరిగాయి. ఒక్క రోజు జరిగిన బాస్కెట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, బాక్సింగ్ పోటీలు ముగిశాయి. సంజీవరెడ్డి స్టేడియం, డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలు చప్పగా సాగాయి. వాలీబాల్ బాలుర, బాలికల విభాగాల్లో డీఎస్ఏ జట్లు విజేతలుగా నిలిచాయి. రన్నరప్‌గా బాలుర విభాగంలో స్ప్రింగ్‌డేల్ పాఠశాల, బాలికల విభాగంలో ఎస్ఆర్ స్టేడియం జట్లు నిలిచాయి. బాస్కెట్‌బాల్ పోటీల్లో స్టేడియం క్లబ్ జట్టు గెలిచింది. రెండోస్థానంలో అనంతపురం పోలీస్ జట్టు, మూడోస్థానంలో ఎస్ఎస్‌బీఎన్ జట్లు నిలిచాయి. ఉత్తమ క్రీడాకారుడిగా హరున్ బాషను ప్రకటించారు. అథ్లెటిక్స్‌లో పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 29న బహుమతులు అందజేస్తారు.

స్పందన కరవు

జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా డీఎస్ఏ ఆధ్వర్యంలో జరిగిన క్రీడాపోటీలకు పెద్ద స్పందన లేదు. ఈ పోటీలకు పెద్దగా స్పందన లేకపోయినా ముగించేశారు. వాలీబాల్ పోటీలకు ఉదయం 10 గంటలైనా ఒక్క జట్టు కూడా రాలేదు. చివరికి వివిధ పాఠశాలల జట్లను బతిమాలి రప్పించారు.

అందమైన కల.. సాకారమయ్యేలా!

● చేతిరాత, గణితంపై ప్రత్యేక శిక్షణ ● ముగిసిన 'ఈనాడు-హాయ్‌బుజ్జీ' తరగతులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువు ఒక్కటే సరిపోదు. అదనపు నైపుణ్యాలు తప్పనిసరి. ఏదో ఒక అంశంలో ప్రత్యేకత చాటాలి. అందుకే చిన్నారులకు 'హాయ్ బుజ్జీ' తోడ్పాటు అందిస్తోంది. ఆదివారం అదనపు నైపుణ్యాలు అందిస్తోంది. చిన్నారులు సైతం కొంత సమయాన్ని కేటాయించి అదనపు నైపుణ్యాలు పెంచుకుంటున్నారు. 'ఈనాడు-హాయ్‌బుజ్జీ' ఆధ్వర్యంలో అనంతపురంలోని మారుతీనగర్‌లో ఉన్న గుడ్‌చిల్డ్రన్ పాఠశాలలో 10 ఆదివారాల పాటు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. చేతిరాత, అబాకస్ లెవల్-1, వేదిక్ మ్యాథ్స్ లెవల్-2పై ప్రత్యేకంగా తర్ఫీదు ఇచ్చారు. జూన్25న ప్రారంభమైన తరగతులు ఆదివారం(27)తో ముగిశాయి. ఈ సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులకు ధ్రువపత్రాలు అందించారు.







చేతిరాత, అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో తర్ఫీదు పొంది ధ్రువపత్రాలు అందుకున్న చిన్నారులు

గమనిక

సెప్టెంబరు నెలలో దసరా సెలవుల్లో 'హాయ్ బుజ్జీ' శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. చేతిరాత, అబాకస్(లెవల్ 1, 2), వేదిక్ మ్యాథ్స్ (లెవల్ 1, 2) తదితర అంశాల్లో శిక్షణ ఉంటుంది. ఈ తరగతుల్లో పాల్గొనదలచిన వారు 7032807810, 8008551215 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

అందమైన చేతిరాత

అందమైన చేతిరాత చిన్నారుల భవితకు బాటలు వేస్తుంది. చేతిరాతను బట్టే చిన్నారుల ఆలోచనా విధానం ఉంటుందన్న భావన ఉంది. పరీక్షల్లో ఉపాధ్యాయులు సైతం మంచి చేతిరాతకు మార్కులు ఎక్కువగా వేస్తారన్న అభిప్రాయం ఉంది. చేతిరాతపై నిపుణులు జి.ఎన్.నాయుడు, జి.బి.నాయుడు చిన్నారులకు తర్ఫీదు ఇచ్చారు. కర్సివ్, నాన్ కర్సివ్, ఇటాలిక్స్, లుసిడాతో పాటు విద్యార్థుల చేతిరాతకు అనుగుణంగా తర్ఫీదు ఇచ్చారు. అందుకు అనుగుణంగానే విద్యార్థులు చేతిరాతను మార్చుకున్నారు.

మేధస్సుకు పదును

గణితం అన్నింటికీ కొలమానం. గణితంలో వేగంతో పాటు మంచి మార్కులు రావడానికి ఉపయుక్తం అవుతుంది. చిన్నారులకు ఏకాగ్రత పెంచడానికి అబాకస్ తోడ్పడుతుంది. వినికిడి సామర్థ్యం పెరగడంతో పాటు లాజికల్‌గా ఆలోచించి వేగంగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుంది. వేదిక్ మ్యాథ్స్‌లో విద్యార్థులు త్వరగా లెక్కలు చేయవచ్చు. షార్ట్ కట్స్‌లో నైపుణ్యం రావడంతో పలు పరీక్షల్లోనూ, టాలెంట్ టెస్టుల్లో ఉపయోగించవచ్చని నిపుణులు రహిమాన్ తెలిపారు.

మార్పు కనిపించింది



- లహరి, సుస్మిత

మొదట్లో కొంత ఇబ్బంది అనిపించింది. ప్రతి వారానికి చేతిరాతలో మార్పు వచ్చింది. కర్సివ్ ఎలా రాయాలి.. ఏవిధంగా రాస్తే గుండ్రంగా అక్షరాలు పడతాయో అవగాహన కల్పించారు. పాఠశాలలో నేర్పించినా ఎక్కడైనా తప్పులు ఉన్న చోట మాత్రమే చెబుతారు. వ్యాసం ఎలా రాయాలి.. చిన్నచిన్న అంశాలు ఏవిధంగా రాయాలో అవగాహన ఏర్పడింది.

గణితం సులువు



- అక్షయ్, అభిజ్వల్

గణితం అంటే కొంత భయంగా ఉండేది. శిక్షణ తర్వాత చాలా సులభం అనిపించింది. వేగంగా చిన్న చిన్న లెక్కలు చేస్తున్నాం. శిక్షణలో ఇచ్చిన మెలకువలు ఉపయుక్తం అయ్యాయి. పెన్, పెన్సిల్ లేకుండా చిన్నపాటి లెక్కలు చేస్తున్నాం. భవిష్యత్తులో భయం లేకుండా ఎలాంటి లెక్కలైనా చేయగలమనే నమ్మకం ఉంది. లెక్కలంటే భయం ఉన్న ఎవరికైనా ఈ శిక్షణ ఉపయోగపడుతుంది.

జయజయనాథ.. జయ గణనాథ

● ఆకట్టుకున్న వివిధ ఆకృతుల వినాయక ప్రతిమలు ● అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



వేదపఠనం పఠిస్తున్న విద్యార్థులు





జైగణేష్ జైజై_గణేష్ నృత్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: గణపతి బొప్పా మోరియా..జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అనే జయజయధ్వానాలతో వేదమంత్రోచ్ఛారణ మధ్య సాయి విద్యార్థులు రూపొందించిన వివిధ ఆకృతుల్లోని వినాయక ప్రతిమల నిమజ్జనం ఘనంగా జరిగింది. మూడురోజుల పాటు ప్రశాంతినిలయం, సాయి విద్యాసంస్థలు, అనుబంధ సంస్థల్లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆదివారం సాయంత్రం 3 గంటలకు సాయి విద్యాసంస్థల నుంచి వివిధ ఆకృతుల్లోని వినాయక ప్రతిమలను పట్టణ వీధుల్లో ఊరేగింపుగా ప్రశాంతినిలయానికి తీసుకువచ్చారు. వినాయక ప్రతిమలను సత్యసాయి మహాసమాధి చెంత ఉంచి, ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథున్ని కీర్తిస్తూ భక్తిగీతాలను ఆలపించారు. వేదమంత్రాలు పఠిస్తూ విద్యార్థులు గజేంద్రునిపై వినాయకుడు, హనుమాన్ చేతిలో గణనాథుడు, రైలుపై గణేష్, నెమలిపై వినాయకుడు, నారికేళ గణనాథుడు, మూషిక వాహనంపై గణనాథుడు, కారులో వినాయకుడి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సత్యసాయి విద్యార్థులు గణనాథున్ని కీర్తిస్తూ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. సత్యసాయి విద్యార్థులు, భక్తులు సంయుక్తంగా భక్తిగీతాలను ఆలపించారు. అనంతరం వినాయక ప్రతిమలను సాహెబ్‌చెరువులో నిమజ్జనం చేశారు.



గణేష్ వదంనం..వందనం గణేష్

ఐసీడీఎస్‌లో బదిలీలు


అనంతపురం(శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: జిల్లా ఐసీడీఎస్‌లో బదిలీలు జరిగాయి. కర్నూలు జిల్లా పత్తికొండ ఏసీడీపీఓగా పనిచేస్తున్న శాంతలక్ష్మిని కంబదూరు సీడీపీఓగా నియమించారు. అలాగే పెనుకొండ సీడీపీఓగా పనిచేస్తూ.. సస్పెండ్‌కు గురైన ప్రభావతమ్మను కదిరి వెస్ట్ ప్రాజెక్టుకు నియమించారు. హిందూపురం ఏసీడీపీఓగా పనిచేస్తున్న లీలా విజయకుమారిని సీకేపల్లి ప్రాజెక్టు ఏసీడీపీఓగా బదిలీ చేశారు. ఈమేరకు ఆశాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

హిందూపురం


వక్రతుండ...మహాకాయ



బాపూజీ నగర్‌లో..



బాలాజీ నగర్‌లో..



సదాశివ నగర్‌లో..



నింకంపల్లి రోడ్‌లో..



కొడికొండ చెక్‌పోస్టులో..

హిందూపురం అర్బన్,న్యూస్‌టుడే: వినాయక ప్రతిమల వద్ద భక్తులు విశేష పూజలు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక అలంకరణలో విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల భజనలు, భక్తిగీతాల ఆలాపనలు, నృత్యాలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

పలుచోట్ల నిమజ్జనం... పట్టణ పరిధిలోని సడ్లపల్లి, ఎన్టీఆర్ కాలనీ, ఎస్సీ కాలనీ, టీచర్స్ కాలనీ, హౌసింగ్‌బోర్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 15కి పైగా వినాయక విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. విగ్రహాలను యువకుల కోలాహలం నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా రెండో పట్టణ సీఐ మధుసూదన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. యర్రగుంట, పరిగి గ్రామాల్లోనూ నిమజ్జనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చిలమత్తూరు మండలంలోనూ కొన్ని ప్రతిమలను నిమజ్జనం చేశారు. లేపాక్షి మండలంలోని కె.బసవన్నపల్లి, బయ్యన్నపల్లి, మామిడిమాకులపల్లి, సోమిరెడ్డిపల్లి, బిసలమానేపల్లి తదితర గ్రామాల్లోనూ నిమజ్జనోత్సవం జరిగింది. ఎస్‌ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.



పరిగిలో...




శివలింగానికి పాలాభిషేకం...




బెంగళూరురోడ్‌లో...




త్యాగరాజ నగర్‌లో...



బోయ పేటలో...



ఎంఎఫ్ రోడ్‌లో గణేష్ మందిరంలో..



కోటలో..



బెంగళూరురోడ్‌లో...

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

హిందూపురం, న్యూస్‌టుడే: అతి వేగమే ప్రమాదాలకు ప్రధాన కారణమని, ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, గంగప్ప పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. తప్పనిసరిగా అనుమతిపత్రాలు తీసుకురావాలని లేదంటే అపరాధ రుసుము విధించటంతోపాటు వాహనాలను జప్తు చేస్తామన్నారు. 16 ఏళ్లలోపువారు వాహనాలు నడపరాదన్నారు. సెల్‌ఫోన్ వాడుతూ వాహనం నడిపితే ప్రమాదాలు కొని తెచుకోవాల్సి వస్తుందన్నారు. పట్టణంలో కొంతకాలం అవగాహన కల్పిస్తామని అప్పటికీ రోడ్డు నిబంధనలు పాటించకపోతే తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

ప్రకృతి సాగుతో అధిక దిగుబడి

ఆరుమాకులపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని టేకులోడు పంచాయతీ ఆరుమాకులపల్లిని సందర్శించారు. వేరుసెనగ, టమోటా పంటలను పరిశీలించారు. రసాయన ఎరువుల స్థానంలో వేపాకు కషాయం, వెల్లుల్లి కషాయం, జీవామృతం వాడకంపై అవగాహన కల్పించారు. రైతులు పొలాల్లో వేరుసెనగతో పాటు నవధాన్యాలు సాగు చేసుకోవచ్చన్నారు. రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి గ్రామాల్లో సీఏ, సీఆర్పీలు అందుబాటులో ఉంటారన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 143 గ్రామాలను పెట్టుబడిలేని వ్యవసాయం కింద తీసుకోనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జేడీఏ శ్రీరామమూర్తి, ఏవో లక్ష్మణ్‌నాయక్, ఏడీఏలు లక్ష్మణ్‌నాయక్, రవి, ఏవో శ్రీలత, ఏఈవో మల్లికార్జున్, ఎంపీఈవోలు ప్రమీల, వెంకీ, రవి, తేజశ్విని, ఉద్యానవన ఎంపీఈవో కృష్ణవేణి, సీఏ రవిచంద్ర, సీఆర్పీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

హిందూపురం

పెద్దరెడ్డిపల్లిలో అన్నదానం

పెద్దరెడ్డిపల్లి(పరిగి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దరెడ్డిపల్లిలో ఆదివారం నవ జ్యోతి మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో అభయ వినాయక సేవాసమితి వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నవ జ్యోతి మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు సురేంద్రబాబు, ఉపాధ్యక్షుడు అశ్వర్థనారాయణ, కార్యదర్శి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మణికంఠ, మురళి, అరవింద్, చందన్,గ్రామస్థులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

కనువిందుగా కల్యాణోత్సవం

డీబీకాలని(హిందూపురం అర్బన్): డీబీ కాలనీలో వినాయకచవితి సందర్భంగా కొలువుదీరిన వల్లభ వినాయకుడికి ఆదివారం రాత్రి కల్యాణోత్సవం జరిపించారు. వినాయక ప్రతిమ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై వినాయక, సిద్ధి,బుద్ధి ప్రతిమలు ఏర్పాటు చేసి ప్రత్యేకపూజలు, అలంకరణ చేశారు. అనంతరం పండితులు వినాయకుడితో సిద్ధి, బుద్ధిలకు మాంగల్యదారణ చేయించారు. ఈ కల్యాణోత్సవాన్ని తిలకించటానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో పండితులు సునిల్‌శర్మ పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండల పోలీస్టేషన్ పరిధిలోని కోడూరు పంచాయతీ కొడికొండ చెక్ పోస్టులో జరిగినరోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు... కొడికొండ చెక్ పోస్టు గ్రామానికి చెందిన శివ కుమారుడు వినోద్‌కుమార్ ద్విచక్రవాహనంలో బాగేపల్లి వెళ్లి సొంతపనులు ముగించుకునితిరుగుప్రయాణమయ్యాడు. నేషనల్ డాబా మలుపు వద్ద అతివేగంగావచ్చి బ్రేకు వేయడంతో అదుపుతప్పి బోల్తాపడింది. వినోద్‌కుమార్‌కు స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

పురంలో రోబో పోలీసుబృందం

వినాయకచవితి భద్రతకు రాక

హిందూపురం, న్యూస్‌టుడే: వినాయక చవితి భద్రతకు పురానికి ప్రత్యేక పోలీసుబృందం వచ్చింది. జిల్లాలో ఎక్కడైనా అల్లర్లు చోటుచేసుకొన్నా, పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టినా రోబో పోలీసు బృందాన్ని రంగంలోకి దింపుతారు. పరిస్థితి అదుపులోకి తేవటంలో ఈ పోలీసులు సిద్ధహస్తులు. ప్రత్యేక వాహనం, దుస్తులతో ఘటనాస్థలానికి చేరకుంటారు. రాళ్లు రువ్వినా, ఇతర మారణాయుధాలతో తిరగబడినా ఈ బృందం చాకచక్యంగా ఎదుర్కొంటుంది. అల్లరి మూకలను చెదరగొట్టడంలో ప్రత్యేకశిక్షణ కూడా పొంది ఉంటారు. గ్రేహౌండ్ దళం నుంచి ఈ సభ్యులను ఎంపిక చేస్తారు. హిందూపురంలో వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని 10 మంది రోబో సభ్యుల బృందం, ఎస్ఐ, ఇద్దరు సీఐను ప్రత్యేకంగా నియమించారు.



పోలీసు బృందంతో డీసీస్పీ, సీఐ

గోవధ ప్రయత్నానికి అడ్డుకట్ట

కొండూరు(లేపాక్షి), న్యూస్‌టుడే: బక్రీద్‌ను పురస్కరించుకుని గోవులను వధించేందుకు వివిధ గ్రామాల్లో కొనుగోలు చేసిన 33 ఎద్దులు, 3 ఆవులను ఆదివారం లక్కేపల్లి చెరువులో శివసేన జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌బాబు అడ్డుకున్నారు. విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్ఐ శ్రీధర్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని ఎద్దులను మేపుతున్న దళారులతో మాట్లాడారు. గోవధ చట్టరీత్యా నేరమన్నారు. ఎద్దులు, ఆవులను యజమానులకు అప్పగించారు. మండలంలో ఎక్కడైనా గోవధ చేస్తుంటే తమకు సమాచారం అందించాలని, చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు.

శాంతి సందేశాన్ని పాటించండి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ఇస్లామ్ అంటే శాంతి అనే సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని హజరత్ మౌలానా వల్లివుల్లా సాబ్ యువతకు సూచించారు. ఫాహిదీన్ అకాడమీ అధ్వర్యంలో ముస్లిం యువతకు ఆదివారం ఇస్లామిక్ విద్య, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై పట్టణంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఖురాన్‌లోని శాంతి సందేశాలను వినిపించారు. పొరుగు వారిని ఎలా చూడాలో పవిత్ర ఖురాన్‌లో స్పష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిటర్ నూరుల్లా, ఆర్.ఎం.ఎస్.షఫి, సిద్దిక్ సేఠ్, మాలిక్ సాబ్, ఇలియాజ్, నజీర్, బాబా పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

పెద్దగుడ్డంపల్లి,(హిందూపురం): హిందూపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిట్ కళాశాల సమీపంలో మలగూరుకు చెందిన లక్ష్మయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ద్విచక్రవాహనంలో వెళుతున్న లక్ష్మయ్య వద్ద 69 మద్యం సీసాలు గుర్తించారు. మద్యం సీసాలతో పాటు ద్విచక్రవాహనాని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. హిందూపురం నుంచి మలగూరుకు మద్యం తీసుకెళ్లి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. అరెస్టు చేసి కోర్టుకు పంపుతున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత



గురువులతో పూర్వవిద్యార్థులు

పరిగి, న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి తమవంతు చేయూత అందిస్తామని పరిగి అమర్ విద్యామందిర్ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. 2013-14లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం విద్యామందిర్‌లో నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకుడు సయ్యద్ అమానుల్లా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తోటివారు అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సయ్యద్‌ఇబ్రహీం, మహమ్మద్, హెచ్‌ఎం నసీమాబీ, ఉపాధ్యాయులు రియాజ్, రామాంజనేయులు, మారుతి, నాగార్జున, సునందమ్మ, మహిమున్నీసా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

కురుబలు రాణించాలి

తూముకుంట(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: కురుబలు అన్నిరంగాల్లో రాణించాలని తాలూకా కురుబసంఘం కోశాధికారి అన్నయ్యప్ప పేర్కొన్నారు. తాలూకా అధ్యక్షుడు శ్రీరాములు నేతృత్వంలో ఆదివారం తూమకుంటలో కురుబ సంఘం కమిటీ ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శులు మిట్టమీదపల్లి గంగాధరప్ప, ఒన్నూరయ్య పర్యవేక్షణలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. తూముకుంట పంచాయతీ కురుబసంఘం అధ్యక్షుడిగా చలపతి, కార్యదర్శిగా చంద్రమోహన్, గౌరవాధ్యక్షుడిగా రామాంజనేయులు, కోశాధికారులుగా హనుమయ్య, చిన్నవీరప్ప, ప్రచార కార్యదర్శులుగా రవి, కుమార్, దేవరాజును ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేశారు.

విద్యాప్రగతికి కృషి



శాంతినారాయణ దంపతులకు సన్మానం

పరిగి, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రగతికి హిందూపురం భగీరథ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు డా.శాంతినారాయణ పేర్కొన్నారు. ఆదివారం హిందూపురం సప్తగిరి కళాశాలలో భగీరథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరిగి, హిందూపురం, లేపాక్షి మండలాల ఉప్పర సగర కులానికి చెందిన 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సోమందేపల్లి జడ్పీటీసీ వెంకటరమణప్ప, సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వర్‌రెడ్డి, ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రతినిధులు వి.ఆదినారాయణ, సభ్యులు కృష్టప్ప, వెంకటేశులు, మహంతేష్, రాజశేఖర్, రామాంజనేయులు, పరిగి మండల యూత్ అధ్యక్షుడు రమణ, సిద్ధాలప్ప, నాగప్ప, ఉప్పర కులస్తులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో కస్తూరిబా ప్రతిభ

అనంతపురం విద్య,న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్‌లో అనంత అమ్మాయిల తూటా గురి తప్పలేదు. ఆదివారం జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ పోటీలను గోవాలో జరిగాయి. ఈపోటీల్లో కనగానపల్లి కస్తూరిబా విద్యాలయ విద్యార్థినులు సంధ్య, షమీరలకు తృతీయ బహుమతి లభించింది. జాతీయ స్థాయిలో జిల్లా కస్తూరిబా పరిమళాలు వికసించి పతకాలు సాధించడంపై ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు.

కొత్త భవనంలోకి చిన్నపిల్లల వార్డు

✦ ఏర్పాట్లన్నీ పూర్తి ✦ సెంట్రల్ ఆక్సిజన్ పరిశీలన

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రసూతి, గైనిక్ విభాగంలో నెలకొన్న పడకల కొరతను నివారించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలకు ఉపక్రమించింది. ఆఘమేఘాలపై కొత్త భవన సముదాయంలోకి చిన్నపిల్లల వార్డును మార్చేందుకు చకచక ఏర్పాట్లు సాగిస్తున్నారు. పాత చిన్నపిల్లల వార్డును ప్రసూతి విభాగానికి అప్పగించనున్నారు. సోమ, మంగళవారంలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడానికి పనులు సాగుతున్నాయి. ఆదివారం ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్, మత్తుమందు వైద్య విభాగం ప్రొఫెసర్ నవీన్‌కుమార్, చిన్నపిల్లల వైద్య విభాగం ప్రొఫెసర్ మల్లీశ్వరి తదితరులు కొత్త భవనాన్ని పరిశీలించారు. ఇక్కడ సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థను నిశితంగా చూశారు. అయితే ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్ల నిర్వాకం వల్ల సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థలో గ్యాస్ ఖాళీకాగానే అలారం మోగడం, ఎంత సామర్థ్యంతో గ్యాస్ వెళ్తుందో చూడటానికి ప్రెజర్(ఒత్తిడి) గేజ్‌ను ఏర్పాటు చేయలేదు. రూ.5.84 కోట్లతో నిర్మించిన భవన సముదాయంలో సాంకేతిక పనులను విస్మరించారు. ఆస్పత్రి యంత్రాంగాన్ని ఏమాత్రం సంప్రదించకుండా ఇష్టానుసారం కొన్ని పనులు చేయడంతో సమస్య తలెత్తింది.

మంచాల ఏర్పాటు: ఆధునాతన భవన సముదాయంలో మొత్తం 120 పడకలు ఏర్పాటు చేయడానికి వసతి ఉంది. ఈ భవనాన్ని చిన్నపిల్లల వార్డుకు అప్పగించారు. ఒక్క ఎస్ఎన్‌సీయూ విభాగం మినహా.. తక్కిన ఐసీయూ, ఎన్ఆర్‌సీ, జ్వరం వార్డు, సాధారణ వార్డులను మారుస్తారు. మొత్తానికి కొన్నేళ్లుగా వేధిస్తున్న పడకల కొరత తీరనుంది.



వార్డును పరిశీలిస్తున్న అధికారులు, ప్రొఫెసర్లు

హోరాహోరీగా బాస్కెట్‌బాల్ పోటీలు

☛ నేడు ఫైనల్స్ ☛ తలపడనున్న 12 జట్లు

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ప్రారంభమైన ప్రాంతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు రెండోరోజు ఆదివారం కూడా కొనసాగాయి. ఉదయం నుంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు. పోటీలు ఆద్యంతం హోరాహోరీగా సాగాయి. సోమవారం ఉదయం ఫైనల్స్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ భాస్కర్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ మల్లికార్జున తెలిపారు. 12 జట్లు తలపడనున్నాయని పేర్కొన్నారు.



సెమీఫైనల్‌లో తలపడుతున్న బాలురు



ఫైనల్స్ అర్హత సాధించిన ఎర్నాకుళం బాలికల జట్టు

నేడు, రేపు మైసూరులో ఉపాధి సదస్సు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై జాతీయ స్థాయి అవగాహన సదస్సు ఈనెల 28, 29 తేదీల్లో మైసూరులో జరగనున్నట్లు డ్వామా పీడీ నాగభూషణం తెలిపారు. ఉపాధి నిధులు ఇతర పథకాలకు మళ్లిస్తున్నారన్న నేపథ్యంలో ఈ సదస్సుకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే రాష్ట్ర స్థాయి అధ్యయన బృందాలు జిల్లాలో పర్యటించాయి. కేంద్ర స్థాయి బృందాలు సైతం పర్యటించాయి. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన జిల్లాల నుంచి పీడీలు హాజరు కానున్నారు. జిల్లా పీడీ ఆదివారం రాత్రి బయలుదేరి వెళ్లారు.

గుంతకల్లు జంక్షన్ మరింత అభివృద్ధికి కృషి

గుంతకల్లు రైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే జంక్షన్‌ను మోడల్ స్టేషన్‌గా మార్చడానికి శాయశక్తులా కృషిచేస్తానని అనంతపురం పార్లమెంటు సభ్యుడు జె.సి. దివాకర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం గుంతకల్లుకు వచ్చిన సందర్భంగా రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయానికి వెళ్లి యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. రైల్వే స్టేషన్‌ను విస్తరించడం, ప్రయాణికులకు అవసరమైనన్ని గదులను నిర్మించడం చాలా అవసరమని యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్ ఎం.పి.తో అన్నారు. రైల్వేలో కొన్ని పనులైనా చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. గుంతకల్లు - కసాపురం రహదారిలోని రైలు వంతెనను విస్తరించకపోవటంతో కసాపురానికి వాహనాల్లో వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మోరీని విస్తరింప జేయడానికి కృషిచేయాలని విజయకుమార్ కోరారు. గుంతకల్లు జంక్షన్ గుండా రైళ్లు నేరుగా వెళ్లడానికి ఉపయోగపడే బైపాస్‌లైన్ మంజూరైనా కూడా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. బైపాస్‌లైన్ నిర్మాణాన్ని గుంతకల్లు - గుంటూరు డబుల్‌లైన్ పనుల్లో చేర్పించాలని కోరారు. అమరావతికి వెళ్లడానికి మరికొన్ని కొత్తరైళ్లను నడిపే విధంగా చూడాలని, గుత్తి బైపాస్‌లైన్‌లో వెళుతున్న రైళ్లను గుంతకల్లు మీదుగా నడిపే విధంగా చూడాలన్నారు. గుంతకల్లు - ధర్మవరం మధ్య డెమో రైలును రైల్వే అధికారులు ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయాలను తాను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళతానని ఎంపీ చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు శ్రీనాథ్‌గౌడ్, యూనియన్ నాయకులు మస్తాన్‌వలి, మహమ్మద్‌గౌస్, బాలాజీసింగ్, పరదేశీ విజయకుమార్, శర్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ నాయకులతో చర్చిస్తున్న ఎంపీ దివాకర్‌రెడ్డి



పుట్టపర్తి గ్రామీణ మండలం కొట్లపల్లి పంచాయతీ పరిధిలో అనేక వంకల్లో చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. ఇక్కడా నాసిరకం పనులే జరిగాయి. గోడలకు ప్లాస్టింగ్ చేయకుండా వదిలేశారు. సపోర్టు గోడల నిర్మాణలో ప్రమాణాలను గాలికి వదిలేశారు. ఇటీవల వర్షానికి నెర్రలు వచ్చాయి. అడుగు భాగాన రాళ్లు తేలాయి. వంకకు అడ్డంగా గోడ కట్టినట్లుగా నిర్మాణం కనిపిస్తోంది.

పనులు నాసి.. నిధులు కాజేసి!

(మొదటి పేజీ తరువాయి) పక్కదారి పట్టించారు. 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరాల పనులే అందుకు నిదర్శనం.

రెండేళ్లలో రూ.71.41 కోట్లు

గత, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.71.41 కోట్లు ఖర్చు పెట్టినట్లు 'ఆన్‌లైన్' గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో చెక్‌డ్యామ్‌లకే రూ.26.89 కోట్లు వెచ్చించారు. 2016-17లో రూ.51.43 కోట్లు ఖర్చు చేయగా.. చెక్‌డ్యామ్‌లకు రూ.14.98 కోట్లు, 2017-18లో రూ.19.98 కోట్లకుగాను.. చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ.1.36 కోట్లు ఖర్చు చేశారు. గతేడాది 703 చెక్‌డ్యామ్‌లు, ఈఏడాది 335 చెక్‌డ్యామ్‌లను నిర్మించారు. ప్రస్తుతం పురోగతిలో ఉన్న 467 చెక్‌డ్యామ్‌లకు రూ.10.55 కోట్లు వెచ్చించారు.

కుమ్మక్కై దోచేస్తున్నారు!

వాటర్‌షెడ్ అనగానే.. అభివృద్ధి కంటే చేతివాటమే ఎక్కువ అన్న విమర్శలు ఉన్నాయి. నాసిరకం పనులు చేసి, నిధులు దోచేస్తున్నారు. దీనిపై పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాల్సిన పీడీ, టీఏలు సైతం మిన్నకుండిపోయారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఫిర్యాదులు, లేదా దిన పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడే విచారణ చేస్తున్నారు.

రెండేళ్లలో నిర్మించిన చెక్‌డ్యామ్‌ల వివరాలిలా..

	2016–17	2017–18
మొత్తం చెక్‌డ్యామ్‌లు	1,397	1,263
అంచనా వ్యయం(రూ.కోట్లల్లో)	42.44	34.82
పూర్తయినవి	703	335
ఖర్చు	14.98	1.36
పురోగతిలో ఉన్నవి	146	3.86
వాటి ఖర్చు	321	6.69

క్షేత్రస్థాయిలో పీఓ, టీఏ, మండల, గ్రామస్థాయి నాయకులు కుమ్మక్కై నిధులు కాజేస్తున్నారు. దీనికి రాజకీయ పెత్తనం కూడా కారణం.

అవినీతిని ఉపేక్షించేది లేదు

- నాగభూషణం, పీడీ, డ్వామా

డ్వామాలో ఏ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి, కట్టడాలు జరగాలి. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకం ఇచ్చినట్లు ఫిర్యాదులు వస్తే సమగ్ర విచారణ చేస్తున్నాం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మౌఖిక ఫిర్యాదులు వచ్చినా విచారణ చేశాం. అక్కడక్కడ కొన్ని లోపాలు ఉండటంతో చర్యలు తీసుకున్నాం. కొందరు పీఓ, టీఏలను తొలగించాం. కొందరిని మార్పు చేశాం. పరిపాలనాపరంగా తప్పులు జరిగినా చర్యలు తీసుకుంటున్నాం. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం నాణ్యతగా ఉండాల్సిందే.



హిందూపురంలో 25కిలోల బియ్యం సంచి 23 కిలోలు చూపిస్తున్న చిత్రం

తూకాల్లో మోసం

వినియోగదారులకు నష్టం

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: వినియోగదారుడు ఏదేని వస్తువు కొనుగోలు చేసే సమయంలో తక్కువ తూకం, అధిక ధరలతో నష్టపోకుండా తూనికలు, కొలతల శాఖ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న వ్యాపారుల నుంచి వేల రూపాయల అపరాధ రుసుము వసూలు చేస్తోంది. ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నా కొందరు వ్యాపారులు మళ్లీ మళ్లీ అదే తప్పు చేస్తూ అధికారులను ఖాతరు చేయని తీరు వినియోగదారులను నష్టపరుస్తోంది. వీరి అక్రమాలకు అడ్డుపడకపోవడానికి ప్రధాన కారణం కొనుగోలుదారుల్లో చైతన్యం లేకపోవడమేనని అధికారుల భావన. ఉదాహరణకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘాలు, తూనికలు, కొలతల, శాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆహార భద్రత పరిరక్షణ విభాగం తదితర శాఖల ద్వారా వస్తువులు కొనుగోలు సమయంలో పర్యవేక్షిస్తూ అక్రమాలకు పాల్పడిన వ్యాపారుల నుంచి అపరాధ రుసుము వసూలు చేస్తున్నాయి. ఉదాహరణకు తూనికలు, కొలతల శాఖను తీసుకుంటే జిల్లాలో అనంతపురం, హిందూపురం, గుంతకల్లు, ధర్మవరం కార్యాలయాల పరిధిలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వందలాది మంది బియ్యం వ్యాపారులు, సంస్థలపై కేసులు నమోదు చేసి లక్షల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేస్తున్నారు.

నమోదైన కేసులు, అపరాధరుసుములు

జిల్లాలో 2015-16లో 1190 దుకాణాలు, సంస్థలో తనిఖీలు చేసి అపరాధ రుసుం కింద రూ.72 లక్షలు వసూలు కాగా ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి 755 కేసులు నమోదు చేసి రూ.57 లక్షల అపరాధ రుసుం వసూలు చేశారు. ముఖ్యంగా బియ్యం విషయం తీసుకుంటే నెలకు 10 కేసులు నమోదవుతున్నాయి.

బియ్యం సరఫరా అవుతున్న ప్రాంతాలివే...

కడప జిల్లా ప్రొద్దుటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల నుంచి సోనా మసూరి బియ్యం (సన్న బియ్యం) జిల్లాకు సరఫరా అవుతున్నాయి. అనంతపురం, హిందూపురం, మడకశిర, తాడిపత్రి, కదిరి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం ఇలా జిల్లా అంతటా అధిక శాతం మంది టోకు వ్యాపారులు తక్కువ తూకంతో బియ్యం విక్రయిస్తున్న తీరు ఆకస్మిక తనిఖీల్లో తేలింది. సంపన్నుల నుంచి సామాన్యులదాకా సన్నబియ్యమే కొనుగోలు చేస్తున్నారు.

★ జిల్లాలో సంపన్నులు మొదలుకుని ఉద్యోగవర్గాలు, మధ్య తరగతికి చెందిన 10 లక్షల కుటుంబాలు తమ రోజు వారీ అవసరాలకు 20 లక్షల కిలోల సోనామసూరి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు అంచనా. నెలకు 600 లక్షల క్వింటాళ్ల దాకా బియ్యం అమ్ముడుపోతున్నాయని అంచనా. సన్న బియ్యం ధర బహిరంగ విపణిలో క్వింటా రూ.4 వేల ప్రకారం విక్రయిస్తున్నారు. అంటే నెలకు సుమారుగా రూ.240 కోట్ల మేర వాటి విక్రయాలు సాగుతున్నట్లు అంచనా. 40 శాతానికి పైగా టోకు వ్యాపారులు 25 కిలోల సంచిలో 23 కిలోల బియ్యం నింపి విక్రయిస్తుండటం పరిపాటిగా మారింది. క్వింటాలుకు 8 కిలోల నుంచి పది కిలోలు తక్కువగా బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు అధికారులు తనిఖీల్లో తేలింది.

వినియోగదారులకు అందని జీఎస్టీ ఫలాలు

★ నిత్యావసరాలు కొనుగోలులో ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ముఖ్యంగా బియ్యం, పప్పు ధాన్యాలు తదితర నిత్యావసరాల విక్రయాల మీద గతంలో 5 శాతం పన్నును కేంద్రం ఏకీకృత పన్ను (జీఎస్టీ)లో మినహాయించింది. దుకాణాదారులు కొందరు ప్రజలు కొనుగోలు చేసిన వాటికి బిల్లులు ఇవ్వని ఫలితంగా జీఎస్టీ ఫలాలు వినియోగదారులకు అందని పరిస్థితి.

★ తాజాగా హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఒక టోకు వ్యాపారి సన్న బియ్యాన్ని 23 కిలోల ప్రకారం సంచుల్లో నింపుతున్నట్లు సమాచారం అందుకున్న తూనికలు,కొలతల శాఖ అధికారులు గోదాములో తనిఖీలు చేశారు. 23 కిలోల తూకంతో బియ్యం సంచులను ప్యాక్ చేస్తుండగా పట్టుకుని 35 సంచులు సీజ్ చేశారు.

★ గోరంట్లలో ఒక వ్యాపారి 25 కిలోల బియ్యం సంచిలో 2 కిలోలు తక్కువ తూకంతో విక్రయిస్తున్నట్లు తూనికలు,కొలతల శాఖ అధికారులు గుర్తించి 37 సంచుల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రూ.30 వేలు అపరాధరుసుం విధించారు.

★ హిందూపురం పట్టణం వక్కల బజారులో రెండు దుకాణాలలో తక్కువ తూకంతో బియ్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి 35 బస్తాలను సీజ్ చేశారు. సరకు సరఫరాదారుడిపై రూ.50 వేలు అపరాధ రుసుం విధించడమే కాకుండా మళ్లీ ఇలా తక్కువ తూకంతో బియ్యం సరఫరా చేస్తే పోలీసులకు కేసు అప్పగించి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేస్తాం

స్వామి, తూకాల అసిస్టెంట్ కంట్రోలరు

జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేసి చట్టం నిబంధనల మేరకు వ్యాపారులు, సంస్థలమీద కేసులు నమోదు చేస్తున్నాం. ముఖ్యంగా బియ్యం విక్రయాల్లో తక్కువ తూకం వేస్తున్న టోకు వ్యాపారులకు వేల రుపాయలు అపరాధరుసుములు విధిస్తూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి 755 కేసులు నమోదు చేసి రూ.57 లక్షలు అపరాధ రుసుం విధించాం.

పాఠశాల సహాయకుల సమస్యలపై పోరాటం

అనంతపురం విద్య,న్యూస్‌టుడే: పాఠశాల సహాయకుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆసంఘ నాయకులు తీర్మానించారు. ఆదివారం ఉపాధ్యాయ భవనంలో పాఠశాల సహాయకుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. పాఠశాల సహాయకులకు జూనియర్ కళాశాలల్లో అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని, పాఠశాల విద్య, మాధ్యమిక,ఉన్నత విద్యను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి,నాగన్న,శివశంకర్,లింగమూర్తి, వెంకటేశులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నిలుపుదల

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: నగరంలో చేపడుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులను సోమవారం నుంచి నిలిపేస్తున్నట్లు నగరపాలక గుత్తేదార్ల సంఘ అధ్యక్షుడు కొగటం వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గుత్తేదార్లకు బకాయిపడిన బిల్లులు చెల్లించాలని అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు.



భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రవి (పాతచిత్రం)

అక్రమం.. 'ప్రణాళిక' ప్రకారం!

(మొదటి పేజీ తరువాయి) నుంచి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. కానీ ఒక్కొక్క ప్లాన్‌కు రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేలు వరకు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

ప్రణాళిక ఒకటి.. పనులు మరొకటి

పురపాలక కమిషనర్ కేశవనగర్, శివానగర్, శాంతినగర్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవపురం, కాలనీల్లో పట్టణ ప్రణాళికాధికారులతో కలసి బుధవారం పర్యటించారు. 30 భవనాలను పరిశీలించగా.. అందులో సగానికి పైగా ప్రణాళిక అధికారులు అందించిన ప్రణాళికకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు గుర్తించారు. 'అధికారులు పనులు చూస్తున్నారు. ఏం లాభం? ముడుపుల రూపంలో రూ.వేలల్లో చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి' అని ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆరోపించారు.

ఇంకుడు గుంత నిర్మిస్తే ఒట్టు..

నూతన భవన నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నప్పుడు ఆయా ఇంటి ప్రాంగణంలో వర్షపు నీటి ఇంకుడు గుంత (రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) కోసం పురపాలకశాఖ రుసుం వసూలు చేస్తారు. చదరపు అడుగుకు (స్క్వయర్ ఫీట్) రూ.20 చొప్పున ఇంటి నిర్మాణ దశను బట్టి వసూలు చేస్తారు. ఏ ఇంటి వద్ద ఈ పథకం అమలు కావడం లేదు. దీన్ని బట్టి ఆ శాఖాధికారులు కేవలం తమ స్వప్రయోజనాలకే పరిమితం అవుతున్నట్లు తెలుస్తోంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వివరాలు

ఆన్‌లైన్ ద్వారా 1.4.2016లో ఈ పథకం అమల్లోకి వచ్చింది. అధికారుల లెక్కల ప్రకారం ఆన్‌లైన్ ద్వారా 468 మంది ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం 342 దరఖాస్తులకు అనుమతి లభించింది. సాంకేతిక లోపంతో రికార్డులు సరిగా లేకుండా ఉండటంతో 126 అప్రూవల్ కావాల్సి ఉంది. అనుమతులు పొందిన నిర్మాణ భవనాలు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతో పాటు అక్రమ కట్టడాలు జోరుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

సిబ్బంది తీరుపై అసంతృప్తి

అక్రమ నిర్మాణాలపై కమిషనర్ జి.రవి ఇటీవల శాంతినగర్ కాలనీలో పర్యటించారు. అనుమతి కోసం దరఖాస్తు చేసుకొని నిర్మాణ దశలో ఉన్న వాటిని, ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద మొదటి అంతస్తు నిర్మాణం కోసం అనుమతులు పొంది, పై అంతస్తు నిర్మించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పురపాలకశాఖ ఆదాయానికి తోడ్పాటు అందించాలని ఆదేశించారు.

నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలి

- జి.రవి, పురపాలకశాఖ కమిషనర్, ధర్మవరం

అక్రమ నిర్మాణాలతో భవిష్యత్తులో మురుగు కాలువలు శుభ్రం చేయడానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా అనుమతులు సులభంగా పొందవచ్చు. వీటిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఇటీవల క్షేత్రస్థాయిలో భవన నిర్మాణ పనులు పరిశీలించా. వాటిపై పాక్షికంగా, భౌతిక చర్యలు తీసుకున్నా. పట్టణ ప్రణాళిక అధికారులు కూడా అక్రమ కట్టడాలు నిర్మించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించా. భవన నిర్మాణదారుడు తప్పకుండా పురపాలకశాఖ అనుమతులు పొంది, నిబంధనలు మేరకే నిర్మాణాలు చేయాలి.

అతివలకు ఆర్థిక అండ

✦ మెప్మా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ✦ పట్టణాల్లో ప్రత్యేక తర్ఫీదు
✦ స్వయం ఉపాధికి అవకాశాలు



మెలకువలు నేర్పుతున్న శిక్షకులు

కేవలం యజమాని సంపాదనే కుటుంబపోషణకు సరిపోవటం లేదు. భర్త ఆదాయానికి తోడు భార్యకూడా ఎంతోకొంత సంపాదిస్తే తప్ప కుటుంబం సజావుగా గడవని పరిస్థితి నెలకొంది. మహిళలు ఆర్థికంగా ముందడుగు వేస్తే ఆ కుటుంబం మరింత అభివృద్ధి చెందుతుంది. గతంలో గృహిణులకు ఎలాంటి సంపాదన ఉండేది కాదు. వారు ఇంటిపట్టునే ఉంటూ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలు అందుబాటులోకి తెచ్చింది. - *న్యూస్‌టుడే, అనంత నగరపాలిక*

పట్టణాల్లో పేదరిక నిర్మూలనకు మెప్మా ఏర్పాటైంది. మున్సిపాలిటీల్లో ఈ విభాగ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లోని మహిళల్లో చైతన్యం నింపి జీవనోపాధులు పెంపొందించడమే ప్రధానలక్ష్యం. జిల్లాలోని అనంత నగరం, 8 పురపాలక సంఘాలు, 3 నగర పంచాయతీల్లో మెప్మా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. స్వయం ఉపాధికి మార్గాలు చూపటం, ఇప్పటికే ఉన్న స్వయంఉపాధిలో నైపుణ్యం పెంచడం, స్వయంగా ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆదాయం పెంపునకు ప్రయత్నిస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి కుటీరపరిశ్రమలు ఏర్పాటు చేయిస్తున్నారు.

జీవనోపాధి రంగాలివే..: మెప్మా తరపున మహిళలకు అనేక అంశాల్లో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుట్టు, ఫ్యాషన్‌డిజైనింగ్, నర్సింగ్, బేసిక్‌సూయింగ్ మిషన్ ఆపరేటర్, కంప్యూటర్, ఫినాయిల్, సబ్బులు, బిస్కెట్ల తయారీ తదితర రంగాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. ఇవే కాక మహిళలు కోరిన రంగంలో శిక్షణ-నైపుణ్యం పెంపొందటానికి మెలకువలు నేర్పుతున్నారు. కంప్యూటర్ కోర్సులు నేర్చుకొన్న వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారు. కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుయంత్రాలు కూడా అందజేస్తున్నారు.

ప్రతినెలా మెప్మా బజార్లు: మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులను ప్రదర్శించడానికి మెప్మా బజార్లు నిర్వహిస్తారు. పెద్ద మున్సిపాలిటీల్లో నెలలో ఒకసారి, చిన్న మున్సిపాలిటీల్లో మూడు నెలలకోసారి మెప్మా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తాము తయారు చేసిన ఉత్పత్తులు విక్రయించుకొనే అవకాశం ఉంటుంది. ఇప్పుడిప్పుడే ఈ బజార్లకు ఆదరణ పెరుగుతోంది.

ప్రైవేటు సంస్థల్లో అవకాశం

10వ తరగతి, అంతకంటే పై తరగతులు చదువుకున్న మహిళలకు ప్రత్యేకంగా ఉద్యోగమేళా నిర్వహిస్తున్నారు. అనంతపురం, తాడిపత్రిలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. కంప్యూటర్ రంగంలోని వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ, బెంగళూరులోని ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారు. 14- 40 ఏళ్ల వయసున్న మహిళలకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది.

నైపుణ్యం పెంపునకు..



నైపుణ్యం పెంచుకోవటానికి మెప్మా ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణ తోడ్పడుతోంది. నాకు టైలరింగ్ అంటే ఆసక్తి. ఇందుకు సంబంధించి మెలకువలు నేర్చుకున్నాను. ఉచితంగా ఇచ్చే కుట్టుయంత్రం ద్వారా స్వయం ఉపాధికి అవకాశముంది. సొంతంగా దుస్తులు తయారుచేసి నా కుటుంబానికి అండగా నిలుస్తాను. **-హిమబిందు, అనంతపురం**

కోరిన రంగంలో...



ప్రతి మహిళ నెలకు కనీసం రూ.10వేలు సంపాదించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మహిళలు కోరిన రంగాల్లో శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. మరింత నైపుణ్యం పెంపొందించడానికి హైదరాబాదులో కూడా తర్ఫీదు ఇప్పిస్తాం. కలెక్టర్ ఆదేశాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. **- సావిత్రి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్**

3 వేల మందికి..



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం 3 వేల మంది మహిళలకు శిక్షణ ఇవ్వడానికి అనుమతి లభించింది. రాబోయే రోజుల్లో మరింత మందికి అవకాశం కల్పిస్తాం. బ్యాంకులింకేజీతో రుణాలు కూడా ఇప్పిస్తాం. **- భవాని, జీవనోపాధుల కల్పనాధికారిణి**



శిక్షణ పొందుతున్న మహిళలు

పేదింట విరిసిన క్రీడా కుసుమాలు

✦ బాస్కెట్‌బాల్‌లో సత్తాచాటుతున్న నవోదయ విద్యార్థులు



తలపడుతున్న జట్లు

లేపాక్షి, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. ఇక్కడ చదువుతో పాటు క్రీడలకూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. చక్కటి శిక్షణతో విద్యార్థులు ఆయా క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణిస్తున్నారు. జిల్లాలోని లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రాంతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు కొనసాగుతున్నాయి. దక్షిణ భారతదేశంలోని 10 నవోదయ విద్యాలయాల నుంచి 350 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల విద్యార్థులతో 'న్యూస్‌టుడే' మాట్లాడింది.

పశ్చిమగోదావరి జిల్లా నవోదయ విద్యాలయం విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తున్నారు. ప్రతి పోటీలోనూ పాల్గొంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు శివరామకృష్ణ పర్యవేక్షణలో ఇప్పటివరకు 80 మందికి పైగా విద్యార్థులు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు.

క్రీడాక్లబ్‌తో ఉచిత శిక్షణ



మాది వ్యవసాయ కుటుంబం. పశ్చిమగోదావరి జిల్లా నవోదయ విద్యాలయ విద్యార్థి. వ్యాయాయ ఉపాధ్యాయుని పర్యవేక్షణలో బాస్కెట్‌బాల్‌పై ఆసక్తి పెంచుకున్నాను. 2014లో మహారాష్ట్ర, 2015లో రాజస్థాన్, 2016లో మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంచుకున్నాను. 2016లో చత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చాను. భవిష్యత్‌లో మంచి క్రీడాకారునిగా గుర్తింపు పొందాలి. క్రీడాక్లబ్ ఏర్పాటుచేసి నిరుపేద క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉత్తమంగా తయారుచేస్తా. **- సి.హెచ్.రవీంద్రనాథ్‌ఠాగూర్, పశ్చిమగోదావరి**

వాయుసేనలో చేరాలి



మాది కేరళ. రైతు కుటుంబంలో పుట్టిన నేను ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ సీతాపూర్ విద్యాలయంలో 12వ తరగతి చదువుతున్నాను. ఇక్కడి ఉపాధ్యాయుల ప్రోద్బలంతో బాస్కెట్‌బాల్‌లో మెలకువలు నేర్చుకున్నా. ఇది సమష్టిగా ఆడే ఆట. అందరితో కలసి ఎలా ఆడాలో చక్కగా నేర్పారు. 2016లో మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి పోటీలు, చత్తీస్‌గఢ్‌లో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్నాను. మరిన్ని పతకాలు సాధించటంతోపాటు క్రీడాకోటాలో భారత వాయుసేనలో ఉద్యోగం సాధించాలని లక్ష్యంతోనే ముందుకెళుతున్నాను. **- శివమ్‌వర్మ, ఉత్తరప్రదేశ్**

లక్ష్యం... ఐపీఎస్




మా నాన్న రైతు. రాయచూరు నవోదయలో చదువుతున్నాను. ఏదో ఒక క్రీడలో ప్రతిభచాటి గుర్తింపుపొందాలనేది చిన్నప్పటి నుంచి నా ఆకాంక్ష. నవోదయలో చేరాక అది సాకారమైంది. 2016లో మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాలి. ఐపీఎస్ సాధించి పేదలకు సేవచేస్తా. ఇప్పటి నుంచే ప్రత్యేక తర్ఫీదు పొందుతున్నాను. **- కాజల్, రాయచూరు, కర్ణాటక**

భారతజట్టులో స్థానం...



నాన్న లారీడ్రైవర్. ఆరోతరగతి నుంచి నవోదయలో చదువుతున్నా. విద్యాలయంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు. బాస్కెట్‌బాల్‌పై ఇష్టంతో ఆ ఆటనే ఎంచుకున్నాను. 2016లో మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో నిర్వహించిన అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చాను. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ బాస్కెట్‌బాల్ భారతజట్టులో స్థానం సంపాదించాలి. **- బి.జాహ్నవి, నిడదవోలు, పశ్చిమ గోదావరి**

అంతర్జాతీయంగా రాణించాలి



ఆరోతరగతి నుంచి లేపాక్షి నవోదయలో చదువుతున్నాను. ఇక్కడ చేరేవరకు ఆటలను పెద్దగా పట్టించుకోలేదు. విద్యాలయంలో అడుగుపెట్టాక క్రీడల్లోనూ ప్రావీణ్యం సంపాదించాలని గుర్తించాను. ఏడోతరగతి చదువుతున్న సమయంలో వ్యాయాయ ఉపాధ్యాయిని వరలక్ష్మి ప్రోద్బలంతో బాస్కెట్‌బాల్‌పై దృష్టి సారించాను. 2016లో మహారాష్ట్రలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. అంతర్జాతీయ పోటీల్లోనూ రాణించాలన్నదే లక్ష్యం. క్రీడాకోటాలో ఎంబీబీఎస్‌లో సీటు పొంది వైద్యురాలిగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించటమే ధ్యేయం. మా నాన్న హిందూపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు. **- అర్షిత, లేపాక్షి, అనంతపురం.**

పేదలకు వైద్యసేవలు...



కేరళలోని కాలికట్ నవోదయలో చదువుతున్నాను. చిన్నప్పటి నుంచే క్రీడలపై మక్కువ. నవోదయలో చేరాకే బాస్కెట్‌బాల్ గురించి తెలుసుకున్నాను. క్రీడా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రత్యేక తర్ఫీదు పొందాను. ఇప్పటికే 2015, 2016లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. 2015లో అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొని ప్రతిభ చాటాను. భవిష్యత్తులో క్రీడల్లో రాణిస్తూనే సైన్యంలో వైద్యురాలిగా చేరాలన్నదే లక్ష్యం. పేదలకూ ఉచితంగా వైద్యసేవలందిస్తాను. **- పి.ఎస్.లక్ష్మి, కాలికట్, కేరళ**

భవితకు బాట

✦ రైల్వే పాఠశాలలో ఆహ్లాదకర విద్యాబోధన
✦ డివిజన్‌స్థాయిలో గుర్తింపు



క్రికెట్ ఆడుతున్న విద్యార్థులు

రైల్వేస్టేషన్(హిందూపురం అర్బన్), న్యూస్‌టుడే: హిందూపురంలోని రైల్వేపాఠశాల డివిజన్‌స్థాయిలో గుర్తింపు సాధించింది. బోధన, సౌకర్యాలపై ఇటీవల నిర్వహించిన సర్వేలో ఉత్తమంగా నిలిచింది. రైల్వే ఉద్యోగుల పిల్లలు, పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో 1984లో నర్సరీతో పాఠశాల ప్రారంభమైంది. ప్రస్తుతం ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయికి చేరుకుంది. వచ్చే ఏడాది నుంచి ఉన్నత పాఠశాల తరగతులు ప్రారంభమవనున్నాయి. నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్ పరిధిలోని జీఎం, డీఆర్ఎం, ఇతర ఉన్నతాధికారుల సతీమణులు అందించే చేయూత, రైల్వేబోర్డు అందించే సహకారంతో పాఠశాల కొనసాగుతోంది. అతితక్కువ రుసుముతో నాణ్యమైన ఆంగ్లమాధ్యమ విద్యను అందిస్తుండటంతో విద్యార్థులు కూడా ఇక్కడ చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల వరకు రెండంకెలకు పరిమితమైన విద్యార్థుల సంఖ్య నేడు 274కి చేరింది. ఉన్నతాధికారులు పరిశీలించి ఉన్నత పాఠశాలకు అవసరమైన గదులు మంజూరు చేశారు.



గోడలపై ఆకట్టుకొనే చిత్రాలు

డివిజన్‌లో ఆదర్శం

నైరుతి రైల్వేవిభాగం బెంగళూరు డివిజన్‌లో ఆరుచోట్ల రైల్వే పాఠశాలలు కొనసాగుతున్నాయి. అన్నిటికన్నా హిందూపురం పాఠశాల మేటిగా నిలిచింది. పాఠశాల ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం, చక్కటి బోధన, క్రీడల్లో ప్రత్యేక తర్ఫీదుతో ఇక్కడి పాఠశాల గుర్తింపు తెచ్చుకుంది. ఇక్కడి విద్యార్థులు డివిజన్‌స్థాయి క్రీడాపోటీల్లో పతకాలు అందుకున్నారు. గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, సంగీతం, యోగా, ఒలింపియాడ్, ఐఐటీ శిక్షణ కూడా అందిస్తున్నారు. విద్యార్థుల్లో సృజన పెంచేందుకు ఏటా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలను తరచూ పరిశీలించటానికి వస్తున్న జీఎం, డీఆర్ఎం ఇక్కడి బోధన, ఆహ్లాదకర వాతావరణానికి ముగ్ధులై నగదు బహుమతులు అందిస్తున్నారు.

అన్ని సౌకర్యాలతో...



రైల్వే పాఠశాలలో విద్యార్థులు ఏ లోటులేకుండా విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. త్వరలో ఉన్నత పాఠశాలగా రూపుదిద్దుకోనుంది. మరింత అభివృద్ధి చెంది అన్ని అంశాల్లో డివిజన్‌స్థాయిలో మొదటి స్థానంలో ఉండాలన్నదే మా కర్తవ్యం. అందుకు అవసరమైన సహకారం అందిస్తున్నాం. **- పూనమ్ జోషి, పాఠశాల కార్యదర్శి**



చిన్నారులకు బోధన

పోటీ పరీక్షలకు తోడ్పాటు



కొంతకాలం కిందట అంతంత మాత్రంగానే ఉన్న పాఠశాలకు యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చారు. ఆంగ్లమాధ్యమ విద్య, భవిష్యత్తు పోటీ పరీక్షలకు తోడ్పడే ఒలింపియాడ్, ఐఐటీ శిక్షణ విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా నిలవనుంది. బెంగళూరు డివిజన్ స్థాయిలో పాఠశాలను ఉత్తమంగా తీర్చిదిద్దటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. **-నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయుడు**

ఆలోచనలు రేకెత్తించే ప్రదర్శన



ఉన్నతవిద్యకు మార్గం చూపే ఒలింపియాడ్, ఐఐటీ శిక్షణ ఎంతో ఉపయోగడనుంది. ఈ శిక్షణ ఇతర పాఠశాలల్లో పొందాలంటే వేలాది రూపాయలు వెచ్చించాలి. పాఠశాలలో గతంలో కన్నా ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఏటా పాఠశాలలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తోంది. **-ముస్కాన్, ఏడో తరగతి**



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న యువత

అవరోధాలు అధిగమించి... శిఖరాన్ని అధిరోహించి

న్యూస్‌టుడే-అనంతపురం విద్య

వజ్ర సంకల్పం ఆకుర్రాళ్ల సొంతం. పేదరికం వెంటాడుతున్నా మొక్కవోని లక్ష్యం వారిని వెన్నుతట్టి ప్రోత్సహించింది. ఎత్తైన శిఖరాన్ని అధిరోహించి అనంత కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. అనంతపురానికి చెందిన చైతన్య, గుత్తి మండలంలో ఉంటున్న ఉపేంద్ర ఇప్పటికే ఎవరెస్టు శిఖరం ఎక్కడానికి ఎంపికై చివరినిమిషంలో అవకాశం చేజారింది. మరోసారి అవకాశం కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన కమిషనరు కార్యాలయం స్పష్టం చేసింది. ఆలోపు మరో శిఖరం ఎక్కాలన్న ఆశయం ఆ కుర్రాళ్లలో మరింత పట్టుదల పెంచింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని రెపరెపలాడించేలా పర్వతారోహణ చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి రాష్ట్రానికి చెందిన మరో పదిమంది విద్యార్థుల బృందంతో వారు కలిశారు. ఆఫ్రికాలోని కిలిమంజారోను అధిరోహించాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 11న బయల్దేరి 15న పర్వత శిఖరాగ్రానికి చేరుకున్నారు. అతిపెద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి భారత్ కీర్తిని... అనంత స్ఫూర్తిని నింపారు.

చదువు తాకట్టుపెట్టి...



నాది గుత్తి మండలం ఇసురాళ్లపల్లి. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. నాన్న కృష్ణమూర్తి రైతు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రం. ఇప్పటికే పర్వాతారోహణ చేసిన అనుభవం ఉంది. కిలిమంజారో పర్వతం అధిరోహించాలనే లక్ష్యంతో ఎందరో దాతలను సంప్రదించాను. చివరకు నా విద్యార్హత ధ్రువీకరణపత్రాలు తాకట్టు పెట్టాను. రూ.లక్ష మాత్రమే ఇచ్చారు. మరో రూ.1.80 లక్షలకు బూట్స్ అండ్ క్రాంపన్స్ సంస్థ సహకరించింది. బ్యాంకుకు, సంస్థకు మళ్లీ తిరిగి చెల్లించాలి. పర్వతారోహణ పూర్తి చేయడంతో మరింత ఉత్సాహం ఏర్పడింది. దాతలు సహకరిస్తే ప్రపంచంలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించాలన్నదే ఆశయం. **- బి.ఉపేంద్ర, పర్వతారోహకుడు**

ఆశయం నడిపించింది

అనంతపురంలోని టీవీటవర్ వద్ద నివాసం ఉంటున్నాం. నాన్న రామాంజనేయులు దివ్యాంగుడు. అమ్మ లక్ష్మిదేవి పాఠశాలలో ఒప్పంద కార్మికురాలు. శిఖరాలను అధిరోహించడం ఆషామాషీ కాదు. వాతావరణం అనుకూలంగా ఉండదు. నీళ్లు కూడా లభ్యం కాని పరిస్థితి. చలిగాలులకు కింద పడిపోతుంటారు. కొందరు పూర్తిస్థాయిలో పైకి చేరుకోలేదు. నా ఆశయమే నన్ను ముందుకు నడిపింది. అవరోధాలను ఎదుర్కొని ఎముకలు కొరికే చలిలో నాలుగురోజుల పాటు శిఖరాన్ని అధిరోహించాం. వాల్మీకి సేవాదళ్ రూ.3.3 లక్షల అందించటంతో కిలిమంజారో వెళ్లగలిగాను. **- బి.చైతన్య, పర్వతారోహకుడు**



భవిత భద్రం!

● డిజిటల్ లాకర్‌తో ప్రయోజనాలెన్నో
● అవగాహన లేక నీరుగారుతున్న పథకం



డీజీ లాకర్ లోగో

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విలువైన పత్రాలను భద్రపరుచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ లాకర్ విధానం అటకెక్కుతోంది. గతేడాది జులై ఒకటిన డిజిటల్ ఇండియా వారోత్సవాల్లో భాగంగా ప్రధాని మోదీ డీజీ లాకర్ విధానాన్ని ప్రారంభించారు. ఏడాది దాటినా యువతకు సరైన అవగాహన లేదు. అధికారులు సైతం దీనిపై పూర్తి స్థాయిలో పట్టుసాధించలేక పోతున్నారు. నేటికీ యువత, నిరుద్యోగులకు డిజీ లాకర్ గురించి తెలియని పరిస్థితి.

ఆరంభ శూరత్వం..

డిజి లాకర్‌పై అవగాహన కోసం అనంతలో 'డిజిటల్ ఇండియా వీక్' అనే కార్యక్రమాన్ని ఏడు రోజుల పాటు నిర్వహించారు. డిజిటల్ లాకర్ గురించి యువతలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంపై మొదట్లో కొంత ఆసక్తి చూపారు. ప్రస్తుతం దాని గురించి మరిచిపోయారు. విలువైన డాక్యుమెంట్లు లాకర్‌లో దాచుకోవచ్చు. ఒక జీబీ మెమొరి వరకు మన ధ్రువపత్రాలను దాచుకొనే వీలుంది.

డిజిటల్ లాకర్ అంటే..

అంతర్జాలంలో ముఖ్యమైన ధ్రువపత్రాలు భద్రపరచుకునే విధానాన్నే 'డిజిటల్ లాకర్' అంటారు. ఈ విధానంలో ఆధార్ నంబరుతో అంతర్జాలంలో ఒక ఖాతా ప్రారంభించాలి. ముఖ్యమైన పత్రాలను స్కాన్ చేసి ఆ ఖాతాలో భద్రపరచుకోవచ్చు.

ఉపయోగాలెన్నో..

పనులపై కార్యాలయాలకు వెళ్లేటప్పుడు, నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నప్పుడు ప్రతిసారి ధ్రువపత్రాలను వెంట తీసుకెళ్లనవసరం లేదు. దరఖాస్తు చేసే సమయంలో విద్యార్హత వివరాలతో పాటు వాటి నకళ్లకు బదులుగా డిజిటల్ లాకర్ నంబరు నమోదు చేస్తే సరిపోతుంది. అధికారులు ఆ నెంబరు సహాయంతో (యూజర్ ఐడీ) లాకర్ తెరిచి అందులోని విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. ఎంతో మంది ప్రయాణ సమయంలో విలువైన పత్రాలను పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. పోయిన పత్రాలను తిరిగి పొందాలంటే చాలా కష్టం. అందుకే ప్రభుత్వం డిజిటల్ లాకర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఎలా ప్రారంభించాలంటే?

అంతర్జాలంలో మొదటి డీఐజీఐటీఏఎల్. ఎల్‌ఓసీకేఈఆర్. జీవోవీ. ఇన్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. ఆధార్ సంఖ్యను నమోదు చేయాలి. ఆధార్‌కు అనుసంధానం చేసిన తర్వాత చరవాణికి సంక్షిప్త సమాచారం వస్తుంది. దానిని మరలా వెబ్‌సైట్‌లో అడిగిన చోట ఎంటర్ చేయాలి. అప్పుడు డిజిటల్ లాకర్ ప్రారంభమవుతుంది. స్కాన్ చేసిన పత్రాలను ఇందులో భద్రపరుచుకోవచ్చు. చరవాణి నంబరు వినియోగంలో ఉండాలి. ఆధార్ నమోదు చేసే సమయంలో ఇచ్చిన చరవాణి నెంబరు వినియోగంలో లేకపోతే లాకర్ తెరుచుకోదు.

ప్రత్యేక దృష్టి సారిస్తాం



- కలెక్టర్ వీరపాండియన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజీలాకర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాం. పెద్ద ఎత్తున ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే సమావేశాలు, వీడియో కాన్ఫరెన్సుల ద్వారా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశాం. ఇటీవల బుక్కరాయసముద్రం మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేశాం. అక్కడ అధికారులు, సిబ్బంది డిజీలాకర్ ఖాతాలు తెరవాలి. ఆ తర్వాత జిల్లా అంతటా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

విస్తృత ప్రచారం అవసరం



- రాగనందిని, విద్యార్థిని, రాయదుర్గం

డిజీలాకర్ ఏర్పాటు చేసి ఏడాదవుతున్నా.. ఇప్పటికీ చాలా మందికి తెలీదు. సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలి. కాగిత రహిత పాలనకు డిజిటల్ లాకర్ నాంది అవుతుంది. ఆధార్ సెంటర్‌లా డిజిటల్ కేంద్రాన్ని కొద్దిరోజులుగా జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది.



గోదాములో యూరియా బస్తాలు

ఎరువుల ధరల తగ్గింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఏటా ఎరువుల ధరలు పెరిగి పోతున్నాయి. దీంతో రైతులు కొనలేని పరిస్థితి. గత మూడేళ్లుగా రసాయన ఎరువుల వాడకం బాగా తగ్గిందని వ్యవసాయశాఖ చెబుతున్నా.. పశువుల పోషణ కరవై సాధారణ ఎరువు దొరకడం గగనమైంది. దీంతో రైతు రసాయనిక ఎరువులను కొనుగోలు చేయాల్సి వస్తోంది. జిల్లాలో డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎక్కువగా వాడుతున్నారు. జీఎస్టీతో ఎరువులపై భారం తగ్గింది. అన్ని రకాల రసాయన ఎరువులపై ధరలు తగ్గించారు. ఈ విషయం రైతులకు తెలియకపోవడంతో కొందరు డీలర్లు పాత ధరలకే విక్రయిస్తున్నారు.

ఎరువు రకం	పాత ధరలు (50 కిలోల బస్తా. రూ.లలో)	కొత్త ధరలు
1. డీఏపీ	1,092	1,081
2. ఎంవోపీ	580	5,77. 50
3. 16-20-0-13	829. 50	821
4. 29-20-0-13	882	873
5. 14-35-14	1,134	1,122
6. 15-15-15	887	886
7. 17-17-17	998. 36	946
8. 28-28-0	1,134	1,122
9. యూరియా	298	295
10. 10-26-26-0	1,055	1,044



యోగాసనాలు చేస్తున్న క్రీడాకారులు

జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు ప్రారంభం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఆర్డీటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఆదివారం ప్రారంభమైంది. మూడురోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తారు. క్రీడల్లో మేటిగా రాణించిన వారిని సత్కరిస్తారు. ఉదయం అనంత క్రీడాగ్రామంలో యోగాసనాలపై అవగాహన కల్పించారు. యోగా శిక్షకురాలు కృష్ణవేణి హాజరై క్రీడాకారులతో వివిధ రకాల ఆసనాలు వేయించారు. అనంతరం సరదాగా క్రికెట్ ఆడారు. జాతీయ క్రీడాకారుల పేర్లతో జట్లను విభజించి ఆడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ క్రీడాసంచాలకులు నిర్మల్‌కుమార్, సీబీఆర్ సంచాలకులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఉపాధ్యాయులు సమాచారం పంపాలి

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రత్యేక ఉపాధ్యాయులు అందరూ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమాచారం పంపాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాసప్ప, ఉపాధ్యాయులు గంగరాజు, మధుబాబు, రాంమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 1984, 85, 89 సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా కొందరు ఉపాధ్యాయులు ప్రత్యేక ఉపాధ్యాయులుగా నియామకం పొందారని, వివిధ ఉపాధ్యాయ సంఘాలు పెట్టిన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వటానికి ప్రభుత్వం ఒప్పుకొందన్నారు. జిల్లాలో ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయులు వారి వివరాలను వెంటనే జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలని సూచించారు.

పీఆర్‌లో నలుగురికి పదోన్నతి

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్‌శాఖలో పని చేస్తున్న రికార్డు సహాయకులకు జూనియర్ సహాయకులుగా పదోన్నతులు దక్కాయి. ఈ మేరకు జడ్పీ ఛైర్మన్ చమన్, సీఈవో ఉత్తర్వులను ఆదివారం అందజేశారు. అబ్దుల్ రెహమాన్‌ను ఎంపీపీ కార్యాలయం అమరాపురం, ఓబిరెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల చిలమత్తూరు, ప్రతాప్‌ను ఎంపీపీ కార్యాలయం కొత్తచెరువుకు, నబీరసూల్‌ను ఎంపీపీ కార్యాలయం బెళుగుప్పకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ఎస్పీ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

హత్య కేసులో నిందితులను శిక్షించాలి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: యల్లనూరు మండల సీపీఐ కార్యదర్శి రామేశ్వరయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జగదీశ్ కోరారు. ఎస్పీ అశోక్‌కుమార్‌ను ఆదివారం కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్ మాట్లాడుతూ యల్లనూరు మండలం దుగ్గుపల్లిలో రామేశ్వరయ్య ఆయన భార్య సులోచనమ్మలపై కొందరు దుండగులు దాడి చేశారన్నారు. రామేశ్వరయ్య మృతి చెందారన్నారు. ఇందులో అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రమేయం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. హత్య వెనుక కుట్రపై విచారణ నిర్వహించి, పారదర్శకంగా దర్యాప్తు సాగేలా ఆదేశాలు జారీ చేయాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శులు జాఫర్, నారాయణస్వామి, నాయకులు మల్లికార్జున, కాటమయ్య, లింగమయ్య, కేశవరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.360 కోట్లతో ఐ.ఒ.సి. డిపో నిర్మాణం!

రైల్వేలైన్లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన డిపో అధికారులు



త్వరలో మొదినాబాదులో కనుమరుగు కానున్న ఐ.ఒ.సి. డిపో

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే ట్యాంకర్ల నుంచి ఇంధనాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిపోకు అందించడానికి ప్రత్యేకంగా రెండు రైల్వేలైన్లను నిర్మించాలని డిపో అధికారులు రైల్వే అధికారులను కోరారు. మండలంలోని నక్కనదొడ్డి గ్రామం సమీపంలో డిపోను ఏర్పాటు చేయడానికి అధికారులు 85 ఎకరాల భూమిని సేకరించిన విషయం విదితమే. ప్రస్తుతం మొదినాబాదులో ఉన్న డిపోకు ట్రాక్షన్ లైన్ల కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఉందని భావించి అధికారులు దాన్ని ఇక్కడి నుంచి నక్కనదొడ్డి గ్రామం వద్దకు తరలించాలని తీర్మానించారు. ప్రస్తుతం గుంతకల్లులో దాదాపు ఆరు ఎకలరాల విస్తీర్ణంలో డిపో ఉంది. ఇక్కడ పెద్ద పెద్ద ట్యాంకులు ఉన్నాయి. నక్కనదొడ్డి గ్రామం వద్ద త్వరలో పనులను చేపట్టడానికి డిపో అధికారులు టెండర్ల నిర్వహణ ప్రక్రియను చేపట్టారు. డిపో నిర్మాణానికి రూ. 360 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనావేశారు. ఇంధనం రిఫైనరీల నుంచి రైల్వే ట్యాంకర్ల ద్వారా రైలు మార్గాల్లో నక్కనదొడ్డికి చేరుకుంటుంది. ఇక్కడి నుంచి డిపోకు తరలించడానికి ప్రత్యేకంగా రెండు లైన్లను (సైడింగ్‌లు) ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంగా రైల్వే ఇంజినీర్లు ప్లాన్లను తయారు చేయడంలో నిమగ్నమయ్యారు.

పారిశ్రామిక స్థలంగా మార్చాలని కోరిన ఐ. ఒ. సి. అధికారులు ఇంధనం డిపో ఏర్పాటు కోసం ప్రస్తుతం ఐ. ఒ. సి. అధికారులు రైతుల నుంచి వ్యవసాయ భూములను సేకరించారు. ప్రభుత్వం ఈ భూముల్ని పారిశ్రామిక భూమిగా మార్చిన తర్వాతనే డిపో పనులను ప్రారంభించాల్సి ఉంది. ఈ విధంగా భూములను మార్చాలని కోరుతూ అధికారులు అనంతపురం రెవెన్యూ అధికారులను కోరుతూ ప్రతిపాదనలను అందజేశారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ఈ భూమార్పిడి ప్రక్రియను చేపట్టినట్లు అధికారులు చెప్పారు.

పలువురికి రెండు సంవత్సరాల పాటు ఉపాధి డిపో నిర్మాణం పనులు ప్రారంభమైతే గుంతకల్లు, నక్కనదొడ్డి, నరసాపురం, నక్కనదొడ్డి తాండా, పాతకొత్తచెరువు గ్రామాలకు చెందిన వందలాది మంది కూలీలకు ఉపాధి లభించనుంది. రెండు సంవత్సరాల్లో పనులను పూర్తిచేయాలని ఐ. ఒ. సి. అధికారులు లక్ష్యంగా పెట్టుకొన్నారు. డిపోను మరింత పెద్దదిగా నిర్మించనున్నారు. ఇపుడు 80 ట్రక్కులు మాత్రమే ఇంధనాన్ని పెట్రోలు పంపులకు సరఫరా చేస్తుండగా కొత్తగా నిర్మించే డిపో ద్వారా దాదాపు 200 ట్రక్కులు అవసరం కానున్నాయి. దీంతో వందలాది డ్రైవర్లు, క్లీనర్లు, యజమానులు ఉపాధి పొందనున్నారు.

గణనాథుడికి గంగమ్మ లాలి



గుంతకల్లులో ప్రదర్శన

మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. భక్తులు నృత్యాలతో సాగనంపారు. చిన్న, పెద్ద, ఆడ, మగ అనే భేదం లేకుండా ఊరేగింపులో పాల్గొన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఆదివారం జరిగిన వినాయక నిమజ్జనం ఉత్సాహభరితంగా జరిగింది. బొజ్జ గణపయ్యలు కనువిందు చేస్తూ తరలి వస్తుంటే భక్తకోటి స్వామివారికి ఆనందోత్సహాలతో వీడ్కోలు పలికారు.

– న్యూస్‌టుడే, బృందం


ధర్మవరం: గంగమ్మ ఒడికి


గుంతకల్లు: వాహనాల వరుస


చిలమత్తూరులో..


కామరాజుకుంటలో..


పెనుకొండ: మారుతీనగర్‌లో భక్తుల కోలాహలం మధ్య తరలింపు


సోమందేపల్లిలో భారీ ఊరేగింపు


పెనుకొండ: భారీ వినాయక విగ్రహం నిమజ్జనం


పామిడి: గాజుల గణనాథుడి విగ్రహం ఊరేగింపు


తాడిపత్రి పెన్నా సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో ...

TENTH Mathematics

Polynomials

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II 3) Only II & III 4) Any two of the three 5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III 3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III 4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III 3) All I, II & III 4) The question cannot be answered even with the information in all the three statements 5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III 4) The question cannot be answered even with the information in all the three statements. 5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm. 3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6 4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm 4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle $= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse $= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతి వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌ఓపీ)'గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌ఓపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్రటికి అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-డి	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, ఆఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయుజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2

అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a



b




c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: పార్థు

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్నది మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రాము! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: 'ముద్ర'
చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1



మాట్లాడుతున్న మురళీకృష్ణ

విజ్ఞాన కేంద్రాల ఏర్పాటు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: సామాజిక, సాంస్కృతిక, మేధోపరమైన చైతన్యం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు విజ్ఞాన కేంద్రాల నిర్వహణ రాష్ట్రకన్వీనర్ మురళీకృష్ణ తెలిపారు. అనంతపురంలోని సీపీఎం కార్యాలయంలో విజ్ఞానకేంద్రం ఏర్పాటుపై ఆదివారం ప్రజాసంఘాలు, మేధావులు, సాహితీవేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పాలకులు తమకు అనుకూలమైన ఆర్థికపరమైన సిద్ధాంతాలను ప్రజలపై రుద్దుతున్నారని గుర్తుచేశారు. సామాజిక భావజాలాన్ని పటిష్టపరిచేందుకు జిల్లాకేంద్రంలోనూ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రాచీక కళలు, సంప్రదాయాలు, మానసికవికాసం, చర్చాగోష్ఠి వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధికి సంబంధించి విద్యార్థులు, యువత, మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం మెడికల్ రెప్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు రాజామోహన్ మాట్లాడుతూ పేదలకు చేయూతనివ్వాలన్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ అనంతపురంలో విజ్ఞానకేంద్రం ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు అజయ్‌కుమార్, యూటీఎఫ్ నేత సురేష్, డాక్టర్ ప్రగతి, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మిదేవి, సావిత్రి, నాయకులు నల్లప్ప, చంద్ర, శ్రీనివాస్‌రావు, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జోనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షాలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

వరి నాట్లలో మెలకువలు



ఖరీఫ్ వరినాట్లలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించడంతో పాటు చీడపీడలను తగ్గించుకోవచ్చని అనంతపురం గ్రామీణ వ్యవసాయాధికారి జె.వాసుప్రకాష్ వివరించారు.

★ వరినారు నాటేందుకు వారం రోజుల ముందు 5 సెంట్ల నారుమడిలో 1.5 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి. దీంతో ప్రధాన పొలంలో నాటిన 25 రోజుల వరకు ఆకుముడత, ఇతర చీడపీడలు ఆశించవు.

★ పచ్చిరొట్ట పైర్లను విత్తి, 40-45 రోజుల్లో కలియదున్నాలి. పచ్చిరొట్ట ఎరువు బాగా కుళ్లడానికి ఎకరాకు 100 కిలోల సింగిల్‌సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి.

★ దమ్మును కేజ్ వీల్స్‌తో కాకుండా, రొటవేటర్‌తో చేసుకోవాలి. కేజ్‌వీల్స్‌తో చేయడంవల్ల పొలం గుంతలుగా తయారవుతుంది. రొటవేటర్‌తో దమ్ము చేస్తే నేల చదునుగా తయారవుతుంది. నీటి యాజమాన్యానికి అనువుగా ఉంటుంది.

★ వరి చివరి దమ్ములో ఎకరానికి 50 కిలోల డీఏపీ, 20 కిలోలు పొటాష్, 10 కిలోల యూరియా వేసుకోవాలి. పొలంలో జింక్‌లోపం ఉంటే.. ఎకరాకు 20 కిలోల జింకుసల్ఫేట్ వేసుకోవాలి. ప్రధాన ఎరువులకు జింకు వేయడానికి కనీస వ్యవధి మూడ్రోజులు ఉండాలి.

★ నాట్లు వేసే సమయంలో దీర్ఘకాలిక రకాలైతే చదరపు మీటరుకు 30 కుదుళ్లు, మధ్యకాలిక రకాలైతే 45 కుదుళ్లు, స్వల్పకాలిక రకాలైతే 55 కుదుళ్లు నాటుకోవాలి.

★ వీలైనంత వరకు 25 రోజుల వయస్సు నారును నాటుకోవడం మంచిది. కుదురుకు 2 లేదా 3 మొక్కలు ఉండేలా చూసుకోవాలి.

★ నాట్లు వేసిన వారం రోజులలోపు 2 మీటర్ల ఎడంగా కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల పైరుకు గాలి, వెలుతురు బాగా సోకుతుంది. చీడపీడల ఉధృతి ఉండదు. ఈ సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించవచ్చు.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు



మొక్కజొన్న ఆహార పంటగానే గాక దాణాగా, పశువుల మేతగా, పరిశ్రమల్లో ముడి సరుకుగా ఉపయోగపడుతుంది. కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకుంటే కాండం తొలిచే పురుగు ఆశించకుండా మంచి దిగుబడి సాధించి, మంచి లాభాలు పొందవచ్చని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.

కాండం తొలిచే పురుగు

★ మొక్క మొలకెత్తిన 10 నుండి 40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.

★ దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.

★ ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.

★ కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.

★ లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.

★ కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)